

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 27, అక్టోబర్, 2022 16 పేజీలు


## సమిష్టి కృషితో పిల్లలలో లోప పోషణను నివారించాలి



జిల్లా స్థాయి అవగాహనా సదస్సులో జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..

---

### రాహుల్ జోడో యాత్ర కాంగ్రెస్‌లో

# జోష్ నింపేనా!

ఓరుగల్లులో పూర్వ వైభవం కోసం ఎదురు చూస్తున్న కాంగ్రెస్ క్యాడర్

ఓటు బ్యాంక్ ఉన్నా.. కరువైన నేతలు..



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఓరుగల్లు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెక్కు చెదరని క్యాడర్ ఉన్నప్పటికి నియోజకవర్గ స్థాయి నేతలు కరువయ్యారు. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటగా ఉండేది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు ప్రజలు పట్టగం గడుతారన్న కాంగ్రెస్ ఆధినాయకత్వ ఆశలన్ని అడియాశలయ్యాయి.

---

### ఫుడ్‌పాయిజన్‌తో కస్తూర్బా విద్యార్థినుల

# అస్వస్థత



జనగామ జిల్లా ఆస్పత్రిలో చికిత్స

15మంది విద్యార్థినులకు అస్వస్థత



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన జనగామ జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. ఈసంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. దేవరుప్పుల మండలంలోని కస్తూరిబా హాస్టల్‌కు చెందిన విద్యార్థినిలు గురువారం రాత్రి తిన్న ఆహారంలో ఫుడ్ పాయిజన్ కావడంతో 90 మంది విద్యార్థినులలో 15మంది అస్వస్థతకు గురికాగా ఆరుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

---


### కబ్జాకు గురైన

# ప్రభుత్వ భూమి..?

హెచ్చరిక బోర్డును తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు

పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానాలు..!

పెదవి విప్పని అధికారులు...



2 లో..

చిట్యాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ, ముచినిపర్తి గ్రామాల మధ్యలో ఉన్న సుమారు మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈవిషయంతో రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ స్థలంగా గుర్తించి పెదవి విప్పకనోవడంతో ఈ భూ వ్యవహారంలో పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే గత పది ఏండ్ల క్రితం ఈస్థలాన్ని నిరుపేదలకు నివేశన స్థలాల కోసం ఇచ్చినట్లుగా తెలుస్తుంది. వివరాల్లోకి వెలితే.. మండలంలోని చల్లగరిగ, ముచినిపర్తి గ్రామ శివారులో ఉన్న 36ఎకరాల భూమిని ఓరెడ్డి పేరు మీద ఉందని తెలిపారు.

---

### ఈ రోడ్డుకు

# మోక్షం ఎప్పుడు?

- నిర్లక్ష్యానికి కారకులు ఎవరు?
- తవ్వారు, వదిలేశారు
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పనులు చేపట్టాలని కలెక్టర్‌ను వేడుకున్న వార్డు కౌన్సిలర్



2 లో..

---

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరగాలి



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై ఐకేపీ

---

### సగం పనులతో జనం

# అవస్థలు

రోడ్డును ఇళ్లను తవ్వి ఇలా వదిలేశారు

బాగున్న రోడ్లను తవ్వేసిన వైనం

నిధులు మంజూరైనా ప్రారంభించని పనులు



2 లో..

# రాహుల్ జోడో యాత్ర కాంగ్రెస్‌లో జోష్ నింపేనా!

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమ పార్టీగా గులాబీ పార్టీని స్థాపించి రాజకీయ చతురత కలిగిన నాటి ఉద్యమనేత నేటి ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ తనదైన శైలిలో తెలంగాణలో ఉద్యమ పార్టీ టీఆర్ఎస్‌ను రాజకీయ పార్టీగా మార్చి 2014, 2018లో తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో రెండు పర్యాయాలు గులాబీ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీలో గెలుపొందిన ఎమ్మెల్యేలను గులాబి పార్టీలోకి తీసుకొని ప్రతిపక్ష పార్టీ లేకుండా తన వ్యూహ రచనతో కాంగ్రెస్‌కు నియోజకవర్గ స్థాయి నేతలు లేకుండా సఫలమయ్యారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా తెలంగాణ పిసిసి బాధ్యతలను రేవంత్‌రెడ్డికి అప్పగించగా తెలంగాణలో కాంగ్రెస్ క్యాడర్‌లో కొంత జోష్‌లాగా కేంద్రంలో అధికారంలో ఉన్న కమలం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పాగా వేయాలని బిజెపి అధిష్ఠానం దృష్టి సారించగా తెలంగాణ రాష్ట్రంలో కమలం, కాంగ్రెస్, టీఆర్ఎస్ మూడు పార్టీలు ఎక్కడ ఉప ఎన్నిక జరిగినా మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాగా కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలతో సీనియర్ల వ్యవహారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి తలనొప్పిగా మారడంతో కమలం పార్టీ కొంత పుంజుకుంది. కాగా ఒరుగల్లు జిల్లా కేంద్రంగా రేవంత్‌రెడి నేతృత్వంలో రాహుల్ రైతు సంఘర్షణ భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో ఒరుగల్లు ఉమ్మడిజిల్లాలో నూతన ఉత్తేజం కనబర్చింది. మునుగోడు ఉప ఎన్నిక రావడం, రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చేపట్టడం దానికి ప్రజల నుండి విశేష స్పందన రావడంతో పది రోజుల పాటు తెలంగాణలో యాత్ర కొనసాతుండటం ఓ వైపు అయితే మరో వైపు మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సవాలుగా మారింది. అటు రాహుల్ జోడో యాత్ర, ఇటు మునుగోడులో జరుగుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీని తట్టుకొని ఎలాగైనా గెలిపించాలనే రేవంత్‌రెడ్డి వ్యూహం ఫలించేనా ఒక వేళ మునుగోడులో విజయం సాధిస్తే మునుగోడు గెలుపు ప్రభావం రాభోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొండంత బలాన్ని చేకూరుస్తుందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. తెలంగాణలో రాహుల్‌జోడో యాత్ర విజయవంతానికి కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం అవుతున్నారు. జోడో యాత్ర ప్రభావం కాంగ్రెస్‌లో ఏ మేరకు ప్రభావం చూపనుందో వేచి చూడాల్సింది.

# సగం పనులతో జనం అవస్థలు

**శాయంపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త:**

మండలంలో రోడ్ల మరమ్మతులపై పత్రికల్లో కథనాలు వెలువడిన ఫలితం లేకుండాపోయింది. సగం సగం రోడ్లు ఇప్పుడు మండలవాసులకు నరకం చూపిస్తున్నాయి. వర్షాకాలానికి ముందే రోడ్లకు మెరుగులు దిద్దుతామని, వాహనదారులకు గడుకులు లేని రహదారులపై ప్రయాణించే అవకాశం కల్పిస్తామన్న ఆ శాఖ అధికారులు చేసిన ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. బాగున్న రోడ్లను వేసవిలోనే తవ్విపోశారు. కానీ ఎక్కడా గ్రామాల్లో సగం పనులుకూడా పూర్తికాలేదు. బాగున్న రోడ్డు పాడయ్యి పాడైనవి తిరిగి బాగుకాక మండలంలోని నలుమూలలా గుంతల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇలా ఎందుకు జరిగిందని, ఇంతవరకు జరిగిన పనులకు సంబంధిత కాంట్రాక్టర్లకు పనులు పూర్తి చేయలేకపోతున్నారని, ప్రభుత్వ హామీతో పనులు ఎక్కడ ఎలాంటి రోడ్లు అవసరమైతే అవి వేయాలని నిర్ణయించారు. రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారాయి. మిల్లింగ్ కోసం తవ్వి వదిలేసినవి అలాగే ఉన్నాయి. బాగున్న రోడ్లను సైతం తవ్వి సగంలో నిలిపివేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. వాస్తవానికి పనులన్నీ పూర్తి కావాలి. వర్షాలు లేకపోవడంతో ఇప్పటివరకు పనులు చేసేందుకు అవకాశం లభించింది. కానీ పనులు మాత్రం జరగడం లేదు. వర్షాలొస్తే మాత్రం ప్రజలకు నరకం తప్పేలా లేదు. గొప్పలు చెప్పిన ప్రభుత్వం, చేతులుడిగి ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలపరిధిలోని రోడ్లు అర్థాంతరంగా ఆగిపోయాయి. ఇప్పటికే దెబ్బతిన్న రోడ్లకు సైతం మరమ్మతులు లేక నరకం చూపిస్తున్నాయి. రోడ్డు గుంతల మయంగా మారి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తవ్వకాలు చేపట్టి సంవత్సరాలు దాటినా పనులు మాత్రం చేపట్టలేదని ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. పనుల్లో జాప్యంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రోజులు గడుస్తున్నా పనులు మాత్రం చేయలేదు. దాదాపు ఒక కిలోమీటర్ల వరకు రోడ్డు ఎగుడు దిగుడు గుంతలతో ప్రమాదకరంగా మారింది. రహదారుల అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగలేదు. రోడ్డులో సగభాగం కంక్రీట్ వేసి మిగిలిన భాగాన్ని వదిలేశారు. దీంతో కాంక్రీట్ వేసిన వైపు రోడ్డు నాలుగు ఇంచులు ఎత్తుగా ఉంది. మరి కొన్నిచోట్ల అభివృద్ధి పనులను అర్థాంతరంగా వదిలేశారు. మార్గంలో ఇబ్బంది ఉన్న రోడ్లను మరీ దారుణంగా మార్చేశారని ప్రజలు మండిపడుతున్నారు.

**-విద్యుత్ స్తంభాల తొలగింపు ఖర్చు జమచేయడం జరిగింది..:**

**కందగట్ల రవి(శాయంపేట సర్పంచ్)**

మండలకేంద్రం నుంచి ఆత్మకూరుకు వెళ్లే దారికి ఎలక్ట్రిసిటీ స్తంభాలను తొలగించడానికి అయ్యే రూ.6.14లక్షల ఖర్చును చెక్కుల రూపంలో ఎస్‌టీఓలో జమ చేయడం జరిగింది. జమచేసి సుమారు 15రోజులు కావస్తుంది. అతి తొందర్లోనే ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌కు అమౌంట్ ట్రాన్స్ ఫర్ అవుతుంది.

**-నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం..:**

**రాజ్‌కుమార్ (శాయంపేట విద్యుత్‌శాఖ ఏఈ)**

శాయంపేట నుంచి ఆత్మకూరుకు వెళ్లే దారికి ఇరువైపులా కరెంటు పోల్స్‌ను తొలగించడం కోసం ఆర్ అండ్ బి అధికారులు స్తంభాలను తొలగించాలని చెప్పారు. కానీ మాకు గ్రామపంచాయతీ నుంచి వాటికి కావాల్సిన నిధులను మంజూరైతే వెంటనే పనులు ప్రారంభిస్తాం.

**పనులు ప్రారంభిస్తాం..:**

**గోపి (శాయంపేట ఆర్ అండ్ బీ ఏఈ)**

ఎలక్ట్రిసిటి అధికారులకు సమాచారం ఇచ్చాము. ఆ శాఖ వారు ఎలక్ట్రిసిటి పోల్స్‌ను తొలగిస్తే పనులకు ఆటంకం లేకుండా ఉంటుంది. తొలగించిన వెంటనే పనులు ప్రారంభిస్తాము.

**కాంట్రాక్టర్‌కు కొమ్ముకాస్తున్న అధికార పార్టీ నాయకులు..:**

**దూదిపాల బుచ్చిరెడ్డి(కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు)**

శాయంపేట మండలకేంద్రంలో బురదమయమైన ఇదే రోడ్డుపై గత సంవత్సరం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన తెలియచేస్తే ప్రతిపక్షాలు ఉనికికోసం విమర్శలు చేస్తున్నాయని మాట్లాడిన ఎమ్మెల్యే సంవత్సర కాలం పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం పనులుపూర్తి చేయకపోవడం దురదృష్టకరం.





# దళితబందుతో అభివృద్ధి సాధించాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 27 – ప్రభాతవార్త:**

దళితబంధు నిధులను పెట్టుబడిగా పెట్టి అదనపు ఆదాయం సంపాదించి దళితులు అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దళితబంధు, మన ఊరు – మనబడి కార్యక్రమాలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, విద్యా, ఇంజనీరింగ్, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 421 మందికి దళితబంధు పథకాన్ని మంజూరు చేశామని, మంజూరైన అన్ని యూనిట్లు ప్రారంభమయ్యాయని అన్నారు. యూనిట్లు నిర్వహణ తీరును అధికారులు పరిశీలించి లబ్దిదారులకు యూనిట్లు నిర్వహణపై సమగ్రమైన అవగాహనర కల్పించాలని చెప్పారు. దళితబంధు నిధులను పెట్టుబడిగా పెట్టి అదనపు ఆదాయం సముపార్జించి వ్యాపార వేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టిందని, పథకం వినియోగంతో అభివృద్దిని సాధించాలని అన్నారు. యూనిట్లను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, యూనిట్లు నిర్వహణ తీరును పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. యూనిట్లు ఏర్పాటు ద్వారా లబ్దిదారులు సముపార్జించిన ఆదాయ, వ్యయాలపై నివేదికలు అందజేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతలో 368 పాఠశాలలు ఎంపిక కాగా రూ.30 లక్షల కంటే తక్కువ వ్యయమయ్యే పాఠశాలలు 324 ఉన్నాయని, 30 లక్షలు పైబడి ఖర్చు అయ్యే పాఠశాలలు 44 ఉన్నాయని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముత్యం, దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్‌పాయిజన్‌తో కస్తూర్బా విద్యార్థినుల అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి..)

దోసకాయ కూర తింటుండగా కొంతమంది విద్యార్థినులకు బల్లి యొక్క అవశేషాలు కనడడంతో ఆందోళనకు గురైన విద్యార్థినులు వాంతింగ్ చేసుకున్నారు. దీంతో విద్యాశాఖ అధికారి సంబంధిత విభాగాలు వెంటనే విద్యార్థినిలను జనగామ జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు. ఈసంఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారి రాము దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. అడిషినల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆసుపత్రిని సందర్శించి జరిగిన సంఘటన పై డిఈఓ రిమును పూర్తి నివేదిక ఇవ్వాలని కోరారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి..?

(మొదటి పేజీ తరువాయి..)

రోడ్డు సైడ్ ఉన్న మూడున్నర ఎకరాల భూమిని ఎస్సీ కార్పోరేషన్ ద్వారా గ్రామాలకు చెందిన 36మంది నిరుపేదలైన ఎస్సీలకు కేటాయించి నివేశన స్థలాలకు సంబంధించిన పట్టాలు సైతం పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం భూమి ఖాళీగా ఉందని గ్రహించిన కొంతమంది ప్రజాప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను ఆశ్రయించి భూములను విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తొలుత రెడ్డి వర్గానికి చెందిన హన్మకొండ పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారికి గుట్టు చప్పుడు కాకుండా విక్రయించినట్లు తెలిసింది. అయితే భూముల విలువ రోజురోజుకు పెరుగుతుండడంతో కన్నుత పడిన మధ్య దళారులు రేట్లను రెట్టింపు చేసి గత మార్చి నెలలో వెలమ వర్గానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారికి 36ఎకరాల భూమితో పాటు మూడున్నర ఎకరాల భూమిని సైతం విక్రయించినట్లు తెలిపారు. అయితే ఈమూడున్నర ఎకరాల భూమిని ఆర్టీఓ కార్యాలయంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి తన భార్య పేరుపై, మరో వ్యక్తి ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వ్యక్తి వదిన పేరా పట్టాలు చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తొలుత కొనుగోలు చేసిన వ్యక్తి, వెలమ వర్గానికి చెందిన రెండో వ్యక్తులు ఇద్దరికి పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రయివేట్ స్థలంతో పాటు నిరుపేదలకు ఇచ్చిన నివేశన స్థలాల భూమిని సైతం కాచేయడంపై లబ్దిదారులు మండిపడుతున్నారు. ఈవ్యవహారంలో ఎవరిది పైచేయిగా మారడం ఉందో, నష్టపోయే వారు ఎవరో, లబ్దిదారులకు ఏమాదిరిగా న్యాయం జరుగుతుందో అనే కోణంలో గ్రామస్తులు ఆలోచిస్తున్నారు. ఈనేపథ్యంలో గత రెండు రోజుల క్రితం రెవెన్యూ అధికారులు 77సర్వే నెంబర్‌లోని మూడున్నర ఎకరాల భూమిని ప్రభుత్వ స్థలంగా గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మరుసటి రోజు గుర్తు తెలియని వ్యక్తులు బోర్డులను తొలగించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈరియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధిపత్యం ఎవరికి లాభం, ఎవరు నష్టపోతారో అనే అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. అయితే మొత్తం 10.21ఎకరాల భూమి ఉండగా మూడున్నరర ఎకరాల భూమి నిరుపేదలైన ఎస్సీలకు పంపిణీ చేస్తున్నట్లు నమ్మించి పట్టాలు ఇవ్వకుండా వారి పేరుపైనే భూమి ఉండేవిధంగా రెవెన్యూ అధికారుల చేతివాటంతో జాగ్రత్తపడటం కొసమెరుపు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**

నూతనంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటుచేసి పట్టణంలోని ప్రధాన రోడ్లను గతంలో ఉన్న రోడ్లను కొంత మేర వెడల్పు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రం నెహ్రూసెంటర్ నుండి సాయిబాబా గుడి, పత్తిపాక, మంగల్‌కాలనీ,

రజాల్‌పేట వరకు 66 ఫీట్ల వెడల్పుతో గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు పనులను ప్రారంభించి ఇప్పటివరకు పూర్తి చేయకుండా వదిలేశారు. దీంతో ఈ రోడ్డు పై నుండి వెళ్లవలసిన అనేక గ్రామాల ప్రజలతో పాటు పట్టణ ప్రజలు కూడా అవస్థలు పడుతూ వాహనదారులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. గతంలో కొంతమంది రోడ్డును తవ్వి వదిలి వేయడం వలన ప్రమాదాలకు గురై గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. రోడ్డు నిర్మాణ పనులు చేసే క్రమంలో 80 ఫీట్లు ఉండాలని ప్రజా ప్రతినిధులు కోరగా అందుకు ఆ ప్రాంత ప్రజలు ఇళ్ల నిర్మాణాలకు పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లుతుందని ఆందోళనతో 66 ఫీట్లు చేయాలని కోరారు. దీంతో ఆ రోడ్డు పనులను నిలిపివేశారు. సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో 20వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి జగన్ గత రెండు రోజుల క్రితం రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంకకు వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఈ రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేస్తారో అని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

**పనులను త్వరలో చేపడతాం**

**మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి**

జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక, మంగల్‌కాలనీ వరకు ఉన్న రోడ్డు పనులను త్వరలో చేపట్టి పూర్తి చేస్తాం. ఈ విషయాన్ని గతంలో కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని, ఇటీవల మున్సిపల్ పాలకమండలిలో చర్చించడం జరిగింది.

# చేపల దొంగలను చితకబాదిన మత్స్యకారులు

### 25వేల దండగ విధించిన సంఘం

### విచారణ చేపట్టిన పోలీసులు

*నల్లబెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



ఓ నలుగురు వ్యక్తులు తెల్లవారు జామున చేపల దొంగతనానికి వెళ్లి మత్స్యకారులకు పట్టుబడి తన్నులు తిన్న సంఘటన మండలంలోని రామతీర్థం ఊర చెరువు వద్ద చోటుచేసుకుంది. మత్స్యకారుల కథనం ప్రకారం మండలంలోని పద్మాపురం గ్రామానికి చెందిన ఈసాల జగన్ గట్టి చెన్నయ్య, కన్నారావుపేట ఉపసర్పంచ్ తురుసు అవోక్‌తో పటు జగన్ బందువుడైన కొత్తగూడ మండలానికి చెందిన సుమన్ అనే వ్యక్తి ఈ నలుగురు కలిసి అర్షనపల్లి ఊరచెరువులో గురువారం తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో వల వేసి చేపల దొంగతనానికి పాల్పడగా ఇది గమణించిన అక్కడిమత ్స్యకారులు సిద్ద గణేష్, సురేష్‌లు పట్టుకునే ప్రయత్నం చేయడంతో ముగ్గురు తప్పించుకున్నట్లు వారు తెలిపారు. ఇందులో సుమన్ ఒక్కడు దొరకడంతో అతనిని బోల్లోనిపల్లి గ్రామంలో చెట్టుకు కట్టేసి మత్స్యకారులు చితక బాదారు అనంతరం ఈసాల జగన్ అక్కడికి చేరుకొని ఆయన మా బందువుడు తనకేమి తెలియదని పేర్కొనడంతో సుమన్‌ను వదిలేసిన మత్స్యకారులు జగన్‌ను పట్టుకున్నారు. ఈ విషయం మండలంలోని ప్రతి గ్రామానికి దావణంగా పాకింది. ఈ సంఘటనపై కొంత మంది పెద్ద మనుషులు మత్స్యకారులతో మాట్లాడి దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తులకు 25వేల రూపాయల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. గతంలో జగన్ పలు చేపల చెరువులు, పలు ఫామ్‌ఫండ్లలో చేపల దొంగతనం చేసినట్లుగా పలువురు పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

### అవగాహన కార్యక్రమంలో నేరగాళ్ల కిటుకులు బయటకు

### మల్లికుదుర్ల గ్రామ ప్రజలతో ఎస్ఐ.నవీన్ కుమార్

*వేలేర్ అక్టోబర్ 27 ప్రబాతవార్త:*



కరోణ అనంతరం ప్రజలు ఆన్లైన్ ద్వారా లావాదేవీలు కొనుగోలులో ముందంజలో ఉన్న విషయం విదితమే ప్రజానాడి తెలుసుకుని సైబర్ నేరగాల్లు వయసుతో తేడాలేకుండా అందరిని మోసం చేస్తూ సామాన్యుల జేబులకు చిల్లుపెడుతున్నారు. మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో వేలేరు పోలీసుల ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ దరించాలని అన్నారు. సైబర్ నేరాల దృష్ట్యా గ్రామ ప్రజలు మీ మొబైల్స్ కు వచ్చే ఒటిపి నంబర్ ఎవ్వరికి చెప్పకూడదని, ఏ బ్యాంక్ కూడా పిన్ నంబర్ అడగదని సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయొద్దని, గ్రామ ప్రజలు ముఖ్యంగా 4జి అయిన గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్, గుట్కా, ప్రభుత్వ నిషేదిత పదార్థాలకు బానిస కావద్దని కోరారు. గ్రామ చివర ఉండే ఇండ్లల్లో నివసించే వారు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా శుభకార్యక్రమాలు లేదా సుదూర ప్రయానాలు చేసినప్పుడు మీ యొక్క విలువైన వస్తువులు జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉప్పలయ్య, సుందర్ రాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపిపై అసత్య ప్రచారం

### ప్రధాని మోది దిష్టిబొమ్మ దహనాన్ని ఖండిస్తున్నాము- నడికూడ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి

*నడికూడ,ప్రభాతవార్త:*



బీజేపిపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే బీజేపిపై టీఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తుందని నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని అన్నారు. ప్రదాని మోడీ దిష్టి బొమ్మ దహనాన్ని ఖండిస్తూ బీజేపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రదాని దిష్టి బొమ్మ దహనం చేయడం సమంజసం కాదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. అందుకే టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను 4 కోట్లకు బేరమాడాని బీజేపి పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇది అర్థరహిత ఆరోపణ అని దీనిని నడికూడ మండల బీజేపి తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇది టీఆర్ఎస్ డ్రామాలే అని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేఖ విదానాలను అవలంబి స్తున్న దని అందుకే ప్రజల్లో విశ్వాసం కోల్పో తున్నారని అన్నారు. టీఆర్ఎస్ కార్యకర్తలే అస హ్యించు కుంటు న్నారని అన్నారు. టీఆర్ఎస్‌కు బీజేపియే సరైన ప్రత్యామ్నా యమన్నారు. తెలంగాణలో బీజేపి అధికారం లోకి రావడం కాయమని బీజేపి ద్వారానే తెలంగాణ అబివృద్ధి సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జాతీయ కౌన్సిల్ మెంబర్ మేకల రాజరవీరు, మండల ప్రదాన కార్యదర్శి ర్యాగల్ల వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రదానకార్యదర్శి సింగవేని రవిందర్ యాదవ్, మండల ఉపా ధ్యక్షుడు మామిడాల బుచ్చిరెడ్డి, మెర్రి మొగిళి, అనిల్, కోశాదికారి మూల తిరుపతి రెడ్డి, తిప్పారపు సుదీర్, బీజేవైఎమ్ మండల అధ్యక్షుడు కనకయ్య, వీరన్న, కార్యదర్శి రాంప్రసాద్, సమ్మి రెడ్డి, అయిలు కొమురు, సుదర్శన్ రెడ్డి, అశోక్, అకినపల్లి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నడికూడలో భారత్ జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో నడికూడ కాంగ్రెస్ పార్టీ ఆద్వర ్యంలో రాహుల్ గాందీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు భారత్ జోడో యాత్రకు మద్దతుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అద్యక్షుడు తాళ్ళ నవీన్, ఉపాద్యక్షుడు కొమ్ము రవి, వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపెల్లి యుగెందర్, సీనియర్ నాయకులు కుడ్ల మలహాల్‌రావు, కొక్కిరాల దేవెందర్ రావు, రావుల సురేష్, దుప్పటి రఘుపతి, మర్రి అమర్ యాదవ్, కడివెండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పోరేటర్

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని శాంతినగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్లు డ్రైన్ నిర్మాణం, పలు అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించిన స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాలుగా డివిజన్‌లో సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణాలు చేపట్టకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు నాపై నమ్మకంతో గెలిపించిన వారి నమ్మకాన్ని డివిజన్ అభివృద్దే నా బాధ్యతగా అందరి సహకారంతో డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు, డివిజన్‌ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పురుగుల మందుతాగి మహిళ ఆత్మహాత్య

*నెల్లికుదురు,అక్టోబర్ 27,ప్రభాతవార్త*



పురుగుల మందుతాగి మహిళా ఆత్మహాత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన మద్ది అనిత (28) ఈ నెల 18న మధ్యాహ్నం కుటుంబ కలహాలతో పురుగుమందు తాగి ఆత ్మహాత్యకు పాల్పడిందన్నారు. గమనించిన ఇరుగు పొరుగు వారు, భందువులు హుటా హుటినా 108వాహానంలో చికిత్స నిమిత్తం మానుకోట ఏరియా అస్పత్రికి తరలించారు. అతదుపరి మెరగైన చికిత ్సకోసం హైద్రాబాద్‌లో చికిత్సను పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలు తల్లి ధనమ్మ మృతురాలు భర్త చిరంజీవి, బావ యాకయ్య, అత్త సోమక్కలపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగ మృతురాలుకు ఇద్దరు కూమారులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి వృద్దురాలు మృతి

*పెద్దవంగర,అక్టోబర్ 27,ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తగిలి ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని బోమ్మకల్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన గిరగాని దనమ్మ(50)గురువారం మధ్యహ్నాం తన సోంత ఇంటిలో నోములు ఉండగా ఇంటికి సున్నం వేసి శభ్రం చేసే క్రమంలో కరెంట్ తీగ తగలడంతో సృహ తప్పడంతో తొర్రూర్‌లోని నిర్మాల అసుపత్రికి తరలించగా చికిత్స పోందుతూ మృతి చెందిందని తన భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## ప్రధాని దిష్టి బొమ్మ దహనం

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి అద్వర్యంలో ప్రధాని మోడీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల దిష్టి బొమ్మల దహన కార్యక్రమం ఏర్పాటు చేశారు .టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేం దుకు కుట్రకు తెరతీసిన బీజేపి కుట్రలకు నిరసనగా మండల కేంద్రంలో ప్రదాని మోడీ కిషన్‌రెడ్డి బండి సంజయ్ దిష్టి బొమ్మలను దహనం చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్‌కు దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక మోడీ, అమిత్‌షా తెలంగాణ ప్రభుత్వాన్ని అస్తిరపరిచే కుట్రకు తెరలేపారని మండిపడ్డారు. రాజగోపాల్ లాగా అము ్మడుపోరని వారు ఉద్యమనాయకులని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఊర రవిందర్‌రావు, పాలకుర్తి సదా నందం, నాయకులు బొట్ల రవిందర్, రాజిరెడ్డి, బిక్షపతి, యూత్ నాయకులు అనిల్,, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి పట్టివేత

*నడికూడ,ప్రభాతవార్త:*



గంజాయి తరలిస్తున్న వ్యక్తిని నడికూడ మండలంలోని వరికోల్ గ్రామంలో పరకాల పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శివక్రిష్ణ, సిబ్బంది వరికోల్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఉన్న వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి దొరికింది. పరకాల మండల నాగారం గ్రామానికి చెందిన అల్లె సాయిశివ కొత్తగూడెం నుండి తీసుకువచ్చి అవసరం ఉన్న వారికి అమ్మడానికి తీసుకెళ్తున్నానని చెప్పడంతో అతని వద్ద ఉన్న అందాద 1.7 కిలోగ్రాములు 17 వేల విలువ గల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు.




## ఎమ్మెల్యే నన్నపనేని బహిరంగ క్షమాపణ చెప్పాలి

*పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ బహిరంగ క్షమాఫన చెప్పాలని పరకాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు బాసాని దయాకర్ ప్రధాన కార్యదర్శి గౌరవధ్యక్షులు మార్త బిక్షపతి మాజీ వార్డు సభ్యులు దర్నా నారాయణదాసులు ఒక ప్రకటనక్ష డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉందని, చెప్పుకునే ఆ పార్టీ నాయకులు నేతన్నలు ఆరాధ్యదూవంగా కొలుచుకునే మగ్గంపై ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కాలుపెట్టి, చేనేత వృత్తినే అవమానించారని ఆరోపించారు. నరేందర్ ఎమ్మెల్యే పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి పద్మశాలీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.

## యువ రచయితలకు తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆహ్వానం

*పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

సమాజంలోని అన్యాయాలను అక్రమాలను, సమాజంలోని కుళ్లను కడిగేయాలని అనుకునేవారు సమాజహితం కోసం పాటుపడేవారు మంచి రచయితలుగా తీర్చిదిద్దడానికి తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో నూతన కమిటీలు ఏర్పాటు చేయడానికి శ్రీకారం చూడుతుందని ఆసక్తి ఉన్న రచయితలు తమ సాహితి సేవను వివరిస్తూ సంక్షిప్తంగా నవంబర్ 8వ తేది లోపు తమ వృత్తి, ప్రవృత్తిలతో దరఖాస్తు చేసుకోవాలని అన్ని పరిశీలించిన పిదప నవంబర్ 25వ తేది తర్వాత జిల్లా కమిటీలను ప్రకటిస్తామని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహ అద్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకరి దామోదర్, రాష్ట్ర కోశాధికారి కొల్లూరి సంజీవరావులు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రచయితలు తమ పూర్తి వివరాలతో కామిడి సతీష్‌రెడ్డి వాట్సాప్ నెంబర్ (9848445134), రావుల రాజేశం వాట్సాప్ నెంబర్ (9848811424) నెంబర్లకు తమ పూర్తి వివరాలు పంపాలని తెలంగాణ సామాజిక రచయితల సంఘం కోరనైనది. ఎట్టి పరిస్థితుల్లో ఫోన్ చేయరాదని. కేవలము వ్హాట్సప్ ద్వారా మాత్రమే సమాచారం పంపాలని కోరారు.

## బతుకమ్మ పాటకు ప్రథమ బహుమతి

*రాయపర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విశ్వసాహితి ట్రస్ట్ అధినేత బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించినట్లువంటి బతుకమ్మ పాటల పోటీలలో కాట్రపల్లి గ్రామానికి చెందినటువంటి రాపాక రాజు రూపొందించినటువంటి బతుకమ్మ పాటకు ప్రథమ బముమతి రావడం జరిగింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో వెంకటేశం చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కాంట్రపల్లిలో జన్మిని యూట్యూబ్ చానల్ ద్వారా అనేక మీడియాలు చేస్తూ ముందుకు పోవడం జరుగుతుంది. నా ప్రతిభను గుర్తించి నాకు ఈ బహుకరణ చేసినటువంటి విశ్వభారతి ట్రస్ట్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ వీడియోలో సహకరించినటువంటి కాట్రపల్లి గ్రామ ప్రజలకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆశీర్వాదాల వల్ల మరిన్ని వీడియోలు తీసుకొస్తామని అన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి

*పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

డబ్బు, అధికారం అడ్డుపెట్టుకొని గెలవచ్చనే ధీమాతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా బిజెపి వ్యవహరిస్తోందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు ఆరోపించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు బీజెపి నేతల ప్రలోభాలను నిరసిస్తూ గురువారం బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను, చింతిరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి మోడి, అమిత్‌షా, కిషన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు నేరుగా పీఠాధిపతులు, మతపెద్దలు రూ.కోట్లతో రంగంలోకి దిగడాన్ని చూస్తుంటే దేశంలో రాజకీయాలను బిజెపి నడిపిస్తున్న తీరును దర్పణం పడుతోందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలిచే అవకాశం లేకపోగా మూడవ స్థానంలో వెళ్తుందని స్పష్టమవండంతో



ఎమ్మెల్యేల కొనుగోలు చేయడం ద్వారా ఆ పార్టీ పని అయిపోతుందనే మైండ్ గేమ్ ఆడేందుకు బిజెపి పన్నాగం పన్నిందన్నారు. బిజెపి నిజస్వరూపం దేశం ముందు బట్టబయలు కావాలని, సీబీఐ ఇతర దర్యాప్తు సంస్థలన్నీ బిజెపి ఆధీనంలో ఉన్నందున నిజం వెలుగులోకి రాదన్నారు. బిజెపికి రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం లేదని, కేసిఆర్ ఆపర చాణక్యుడని తెలంగాణలో బిజెపి చిల్లరమల్లర రాజకీయాలుచెల్లవన్నారు. దేశ రాజకీయాలను బిజెపి భ్రష్టు పట్టిస్తున్నదని, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చేసి ప్రజాస్వామ్యఆన్ని అపహాస్యం చేసిన నీచ చరిత్ర బిజెపికి దక్కిందని తెలిపారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి డిపాజిట్ కోల్పోవడం, టిఆర్ఎస్ ఘన విజయం సాధించి తీరటం తథ్యమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, సమన్మయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ సల్లెల్ల లింగమూర్తి, కౌన్సిలర్లు సంపత్‌కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, బండి రాణి సదానందం, మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎండి బియాబాని తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

## మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

*పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమమని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు. గురువారం పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శవరపు నీరజ వేణుగోపాల్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. అనంతరం ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందిరపైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు. నెల రోజుల పాటు జరిగే అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారి సంపత్‌కుమార్‌శర్మ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాయపర్తి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

*రాయపర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బండారి రాజు, విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని పోలీసుల విధులు రిసెప్షనిస్ట్, రైటర్ రికార్డులను భద్రపరచడం, ఎఫ్ఐఆర్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కరీమ్, కానిస్టేబుల్ తుల సంపత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు 25వేల చెక్కుల పంపిణి

*నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



విధి నిర్మాణలో అమరులైన పోలీసుల అమరవీరుల కుటుంబాలకు 25వేల రూపాయల చెక్కులను టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో డీసీపీ వెంకటలక్ష్మి పంపిణి చేశారు. విధి నిర్వాహణలో పోలీసు కుటుంబాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు నైతిక మద్దతు తెలుపుతూ స్మరించుకుంటూ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులి రమేష్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఎస్ఐలు రవీందర్, సురేష్, పార్టీ పట్టణ నాయకులు కార్మిక, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

**-టిఆర్ఎస్ అధ్యక్షుడు మునావత్ నర్సింహానయక్**

**- జాతీయ రహదారిపై బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం**

*రాయపర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ ప్రజాసా ్వమ్యాన్ని ఖూనీ చేస్తుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు భారీ కుట్రకు తెరతీసిన బిజెపి కుట్రలకు నిరసగా మండల కేంద్రంలోని



జాతీయ రహదారిపై బిజెపి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోయినాబాద్ ఫామ్ హౌస్‌లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేసి 100 కోట్ల రూపాయలు కొనుగోలు చేసేందుకు కుట్ర చేయడం బిజెపి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.నయీమ్, మండల పార్టీ అధిధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గారె నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీనాథం, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు, సర్పంచ్‌లు కోదాటి దయాకర్‌రావు, వెంకన్న, గజావెల్లి అనంతప్రసాద్, కుక్కల భాస్కర్, చిరంజీవి, మండల పార్టీ కార్యదర్శి రామరావు, నర్సింహామూర్తి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెల్లోజు వెంకన్న, డైరెక్టర్ సోమానాయక్, పరుపాలి రవీందర్‌రెడ్డి, చందురామ్, గుగులోతు చందునాయక్, గూడెల్లి వెంకన్న, సింహాద్రి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## రెండోవిడత ఏకరూప దుస్తులు పంపిణీ

**శాయంపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:**



ఏకరూప దుస్తులతో విద్యార్థుల్లో సమానత్వం నింపి కులమత బేధాలు లేకుండా ప్రభుత్వం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తుందని గురువారం శాయంపేట మండలంలోని పెద్దకొడెపాక జడ్పీ పాఠశాలలో ప్రభుత్వం 2022-23విద్యాసంవత్సరానికి మంజూరుచేసిన ఏకరూప దుస్తులను పాఠశాల హెచ్ఎం అనురాధ ఆరవ తరగతినుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీచేశారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉన్నత స్థానం సాధించడానికి ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజి, బాపురావు, చంద్రయ్య, భాస్కర్, రవి, ఉమాదేవి, సునంద, ఎండి.అక్బర్, నరేందర్, శ్యాంప్రసాద్ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం



**శాయంపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, జడ్పీచైర్పర్సన్ జ్యోతి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనాలనుకున్న బీజేపీనాయకుల దొంగబుద్ది మరోసారి రుజువైందని అన్నారు. శాయంపేట మండలకేంద్రంలో బీఆర్ఎస్పార్టీ మండల అధ్యక్షులు గుంగుల మనోహర్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ దిష్టిబొమ్మను దహనంచేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మోతుకు తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస అబ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ గ్రాఫ్ ఇంకా పెరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు మేధావులు అని బీజేపీ కల్లబొల్లి మాటలు, మోసపూరిత హామీలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, కోఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ పాలకవర్గం, రైతుబంధు కోఆర్డినేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యానికి దాతల ద్వారా ఆర్థికసాయం

**శాయంపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త:**



మండలంలోని కొప్పుల గ్రామంలో నిరుపేద అయిన నవ్వుల్ల పూర్ణచారి కుమార్తె నాగశ్రీకి రెండుసంవత్సరాల క్రితం ప్రమాదంలో చేయి పూర్తిగా దెబ్బతినగా ఉన్న ఆస్తి అమ్మి వైద్యం చేయించాడని, తిరిగి వైద్యం చేయించే ఆర్థికస్తోమత లేనందున వైద్యానికి సహాయంగా రోజు దాతల ద్వారా సేకరించిన రూ.1.50లక్షల మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి యువసేన తరుపున వంగాల నారాయణరెడ్డి పూర్ణచారికి గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో కూడా మానవత్వం బతికిందని నిరూపించి నాగశ్రీ వైద్యానికి ఆర్థికసాయం చేసిన దాతలు అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## డాక్టర్ బాలగోపాల్ 12వ స్మారక ఉపన్యాసం వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27, ప్రభాతవార్త:**

ఈనెల 28వ తేదీన జరగవలసిన డాక్టర్ కె.బాలగోపాల్ 12వ స్మారక ఉపన్యాసం వాయిదాపడిందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన ఈ కార్యక్రమం తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని ఆయన

## వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీజేపి దిష్టిబొమ్మ దగ్ధం

### తెలంగాణ రాష్ట్రంలో బీజేపి ఆటలు సాగవు

### త్వరలో తెలంగాణ ప్రజలు బీజేపి పార్టీకి బుద్ధి చెబుతారు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ చౌరస్తాలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో బీజేపి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్నివిచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా బీజేపి కేంద్ర ప్రభుత్వం టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తూ , తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన బీజేపి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు భారీ కుట్రకు తెరతీసిన బీజేపి కుట్రలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గండెకల్పన నవీన్ చింతాకుల అనిల్ కుమార్జోషి, బాలిన సురేష్, వస్కుల బాబు, భోగి సువర్ణ సురేష్, బిఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్, యెలుగం సత్యనారాయణ, నీలం రాజ్ కిషోర్, బొల్లు సతీష్ కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

### అమరవీరుల సంస్మరణ వారోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**భీమదేవరపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



ముల్కనూర్ పోలీస్స్టేషన్లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం అమరవీరుల సంస్మరణ వారోత్సవ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థులు పాల్గొన్నారు. ముల్కనూర్ ఎస్సై విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్టేషన్ ఆవరణ ఎస్హెచ్ఓ రూం స్టేషన్ రైటర్స్ లాఫ్టాప్స్ రిసెప్షన్ ఇంచార్జ్ రూమ్ వైర్లెస్ సెట్ చూపించి పోలీస్ అధికారులు నిర్వహించే విధులు, బాధితుల దరఖాస్తుల స్వీకరణ విచారణ కేసు నమోదు చేయడం లాంటి నిందితుల దరఖాస్తులు స్వీకరణ విచారణ కేసు నమోదు చేయడం లాంటి నిదింతుల అరెస్టు చేయడం కేసు పరిశోధణ చేయడం తదితర అంశాలను వివరిస్తూ పోలీస్చట్టాల గురించి సీసీ కెమెరాల వల్ల ఉపయోగం స్క్వాడ్ ఫింగర్ ప్రింట్ డివైస్ ట్రాఫిక్ ఎక్వైప్మెంట్స్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు సైబర్ నేరాల గురించి 100 డయల్, షీటీం పోలీస్ విధులు పోలీస్ టెక్నాలజీ ఉపయోగించే విధానం పోలీస్టేషన్ ఆవరణ గురించి పూర్తిగా విద్యార్థులకు ఎస్సై వివరించడం జరింగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రాత్రి వేళల్లో మందుబాబులకు

### అడ్డాగా మారిన ప్రభుత్వ పాఠశాలలు

**ఎల్కతుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న జిల్లా ప్రాథమిక పాఠశాలలో రాత్రి 9 గంటలకు యువత చెడు అలవాట్లకు అలవాటుపడి మద్యం పాఠశాలకు తెచ్చుకొని బీర్లు, బ్రాండీ తెచ్చుకొని విచ్చలవిడిగా తాగుతూ కాళీ సీసీలను పగుల కొట్టడంతో విద్యార్థులకు గాయాల పాలు అవుతున్నారని పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. పాఠశాల ఆవరణలోకి రాత్రి వచ్చి పుట్టిన రోజు వేడుకలు ఇతర సెలబ్రెటీలు చేసుకుంటున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయని వాటి పేరుతో జరుపుకొని విచ్చలవిడిగా మద్యం మత్తులో పాఠశాలలోకి చొరబడి డోర్లను కిటికీలను పగులకొడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు ప్రజలు పోలీసు అధికారులు సూచన ప్రదేయం ఏమనగా రాత్రి వేళల్లో వస్తున్న వారిని అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని అధ్యాపకులు, గ్రామస్థులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా అన్నారు. మన బడి మన ఊరు, మన పాఠశాల అనే విధానంతో చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంంగానికి పరిహారం చెల్లించాలి

### -సీపీఐ కార్యదర్శి కర్రే బిక్షపతి

**ఎల్కతుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని దండేపల్లి గోపాల్పూర్ దామెర తదితర గ్రామాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆధ్వర్యంలో అకాల వర్షాలకు నేలమట్టమైన వరిపొలాలను సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నష్టపోయిన రైతులకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శితో పాటు మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్ గడ్డం రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి ప్రభుత్వం దిష్టి బొమ్మదగ్ధం చేసిన టీఆర్ఎస్ నాయకులు

**ఎల్కతుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బీజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసణగా టీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అద్యక్షులు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో నేషనల్ హైవేలో రాస్తారోకో చేసి దిష్టిబొమ్మ దహనం చేసినారు. అతిథులుగా జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్కుమార్ హాజరై మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని కేసీఆర్కు మోడీ అమిత్షా ఆటలు తెలంగాణలో సాగవన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమ్ముడు పోయేవారు కాదని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిఖార్సైన తెలంగాణ బిడ్డలు అని కొట్లాడి తెచ్చుకున్న ఇలాంటికుటిల రాజకీయాలు చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ శేషగిరి టీఆర్ఎస్ వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ గుండేటి సతీష్ జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టీ గౌడ్ సాతూరి చంద్రమౌళి బొంకూరి సుధాకర్ వాజ్పేయ్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నీచ రాజకీయాలను తిప్పిగొట్టాలి

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ప్రజాసా ్వమ్యాన్ని కూని చేసే బిజెపి నీచ రాజకీయాలను తిప్పిగొట్టాలని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని అమర వీరుల స్థూపం కూడలి వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.



ప్రజాస్వామ్య వ్యవస్థని ఖూని చేసే విధంగా గురువారం మోయినాబాద్ గెస్ట్‌హౌస్ నందు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను వందల కోట్ల రూపాయలకు అక్రమ కొనుగోలు చేసే మోసపూర్తిమైన బిజెపి నీ రాజకీయాలను తిప్పిగొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాద్యులు, కౌన్సిలర్లు పార్టీ అనుబంధ సంఘాలు యువజన, కార్మిక విభాగాలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట....**

ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. కొంత మంది దొంగ స్వాములచే టిఆర్ఎస్ పార్టీ నలుగురు ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిన నేపథ్యంలో నిరసనగా టిఆర్ఎస్ ధర్నా రాస్తారోకో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పికోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మండల కోఆప్షన్ ఎంఎ గఫర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, తొగరు చెన్నారెడ్డి, జున్నుతుల మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బండి ఉపేందర్, నర్మెట్ట సాంబయ్య, రాజునాయక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

మోసపూరిత రాజకీయాలను చేస్తు గత్యంతరం లేక టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు కుట్ర పన్నిన బిజెపి తీరును నిరసిస్తూ ఖానాపురంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు దిష్టిబొమ్మ



దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్ నర్సయ్య, ఆర్ఎస్ ఎస్ఎస్ మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, సర్పంచ్‌లు ప్రవీణ్, రమేష్, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు శైలజ, మౌలానా, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అద్యక్షులు అశోక్, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపేందర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో బిజెపి నాయకులు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను డబ్బుతో కొనుగోలు చేసేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో గురువారం బిజెపి



దిష్టిబొమ్మ బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, ఇన్‌చార్జిలు మామిండ్ల చిన్నమోహన్‌రెడ్డి, మాలోతు ప్రతాప్‌సింగ్, సర్పంచ్‌లు రాజారాం, పెద్ద మోహన్‌రెడ్డి, అమరేందర్, వైనాల వీరస్వామి, చేరాలు, సారయ్య, నాయకులు శ్రీధర్, నరహరి, నాగేశ్వర్‌రావు, నవీన్, నన్నెసాహెబ్, కోర్నెల్, రాజన్న, సాంబయ్య పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు కోట్ల రూపాయలతో ప్రలోభాలకు గురి చేసే బిజెపి కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ గిర్నిబావిలో వరంగల్, నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేసి అనంతరం ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు ఒడేటి తిరుపతిరెడ్డి, ఇమ్మడి యుగేందర్, నాయకులు, దొనపాటి



జనార్ధన్‌రెడ్డి, మోర్తాల రాజు, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, గొర్రె శ్రీనివాస్, మాలగాని రామారావు, తుమ్మలపల్లి మహేందర్, శంకర్, శ్రీనివాస్, ఐలయ్య, కిషన్‌రెడ్డి, చల్ల గోపాల్‌రెడ్డి, చింత యుగేందర్, ముత్యాల స్వామి, నూతనకంటి శ్రీనివాస్, పరికి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

ప్రజాస్వామ్య వ్యవస్థ ఖూని చూసే విధంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు చేసే మోసపూరితమైన బిజెపి నీచ రాజకీయాలను తిప్పిగొట్టాలని మండల కేంద్రంలో నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య, ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, నెక్కొండ టౌన్ అద్యక్షులు కొణిజేటి బిక్షపతి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివ, వివిధ గ్రామ సర్పంచ్‌లు, టిఆర్ఎస్ పట్టణ కమిటీ అనుబంధ సంఘాలు, యువజన కార్మిక, విభాగాలు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పోరాడిన కట్టయ్య

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పటిష్టత కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి పెండెం కట్టయ్య అని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. గురువారం కట్టయ్య వర్ధంతిని ఆయన మనుమడు రామానంద్ ఆధ్వర్యంలో ఘన నివాళ్లు అర్పించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశాడని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలంటే రానున్న రోజుల్లో ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించి కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలన్నారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్, ఎడ్ల జగనో ్మన్‌రెడ్డి, చిట్యాల తిరుపతిరెడ్డి, ఎర్రల బాబు, వేములపల్లి వెంకటప్రసాద్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, సర్పంచ్‌లు తప్పెట్ల రమేష , సిద్దెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ: డీసీపీ

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు, నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించుకోవచ్చని డీసీపీ వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని 32 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులిరమేష్‌గౌడ్, ఎస్ఐ సురేష్, స్థానిక సర్పంచ్‌లు గొడిశాల రాంబాబు, పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీ సమైఖ్యతకే భారత్ జోడో యాత్ర

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

జాతీ సమైఖ్యతకు భారత్ జూడో యాత్ర నిర్వహించడం జరుగుతుందని మాజీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య అన్నారు. గురువారం జూడో యాత్ర గుర్తింపు కార్డులను కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందజేశారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3500 కిలో మీటర్ల యాత్ర చేస్తున్న రాహూల్‌గాంధీ నేడు తెలంగాణలోని మక్తల్ ప్రాంతం నుండి ప్రారంభిస్తున్న సందర్భంగా వారం రోజుల పాటు జూడో యాత్రలో పాల్గొనుటకు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓర్సు తిరుపతి, వేముల సాంబయ్య, కర్నాటి పార్వతమ్మ, బొంత మురళి, గొర్రె నవీన్, లక్ష్మణ్, గుర్తింపు కార్డులను అందజేశారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం: డీసీపీ

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మనం మంచిమనస్సుతో చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానంగా నిలుస్తుందని డీసీపీ వెంకటలక్షీ ్మ అన్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో మెఘా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈస్ట్‌జోన్ డీసీపీ వెంకటలక్ష్మి, ఏసీపీ సంపత్‌రావు, నర్సంపేట సిఐ పులి రమేష్గౌడ్, రూరల్ సిఐ సూర ్యప్రకాష్ నెక్కొండ సీఐ హతీరామ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి సమాజ హితం కోసం చివరి శ్వాస వరకు పోరాడి ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరుల రుణం ఏమి ఇచ్చిన తీర్చలేనిదని వారు చూపిన బాటలో నడుస్తూ ప్రజల రక్షణ కోసం పోలీసులంతా విధిగా తన విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. సమాజ రక్షణే తమ లక్ష్యమని పోలీసులు మన స్నేహితులు అనే భావాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి నేడు పోలీసులు సామాజిక కార్యక్రమాలను సైతం ప్రజల కోసం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా.గోపాల్, రెడ్ క్రాస్ సొసైటి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఇవివి శ్రీనివాస్, రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ నాడెం శాంతికుమార్, తాడు డివిజన్ అధ్యక్షులు కల్లెపెల్లి సురేష్, టౌన్ ప్రెసిడెంట్ ఇస్రంకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లిలో మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. ఇటీవలే కట్టయ్యపల్లికి చెందిన కోరె వినోద అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆమె కుమారుడు, స్థానిక గ్రామీణ వైద్యుడు కోరె రమేష్‌తో పాటు పదో తరగతి పూర్తి చేసిన 1995-96 బ్యాచ్ మిత్రులు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. తమవంతు సహాయంగా గురువారం మిత్రుడి కుటుంబానికి రూపాయలు 18500 అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు, బొంత రవీందర్, కెంచ కుమారస్వామి, వరగంటి సంతోష్‌కుమార్, మర్రి రాజు, ఆవునూరి శ్రీనివాస్, కుండె కుమారస్వామి, కేశబోయిన నర్సింహరాములు, ననుమాస కర్ణాకర్‌గౌడ్, నాంపెల్లి దేవేందర్, ఉప్పుల వీరస్వామి, చెవ్వ రాజేంద్రప్రసాద్, దొంతి సంతోష్‌గౌడ్, గుర్రం మహేందర్, తూటి శ్రీనివాస్, ముదురకోల సంపత్, కర్నాటి రాంగోపాల్, కుమార్ ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన భోజనం అందివ్వాలని మండల విద్యాశాఖాధికారిని వి.రత్నమాల అన్నారు. మండలంలోని జల్లికాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం సందర్శించారు. పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనం ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం అందివ్వాలన్నారు. అలాగే విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరిగేలా చూడాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రజిని పాఠశాల హెచ్ఎం హమీదాభాను, ఉపాధ్యాయులు మాధురి, సీఆర్‌పి సంపత్, మెసేంజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి ఎండి రాజసాహెబ్ అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఓంకార్ 14వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో మండల నాయకులు జన్ను రమేష్ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో ఓంకార్ ఎమ్మెల్యేగా ఉండటమే గాక ఎన్నో రైతాంగ ప్రజా ఉద్యోమాల్లో పాల్గొన్నాడన్నారు. ఎలాంటి స్వార్ధ్యం లేకుండా ఎల్లప్పుడు పేద ప్రజల సంక్షేమానికే కట్టుబడి ఉన్నారన్నారు. అలాంటి విప్లవ నేత ఆశయాలను కొనసాగించాలన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జన గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఈ కార ్యక్రమంలో జన్ను సాంబయ్య, పెరబోయిన ఐలోని, అచ్చానాయక్, సరోజన, యాకూబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ఘంగా కొనసాగిని తొలిమెట్టు సమావేశం

### ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్స్ రాయాలి

### క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

*వెంకటాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ మాసవారి ఉపాధ్యాయుల సమావేశం గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సుధీర్ఘంగా జరిగింది. తొలిమెట్టులోని ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో అన్ని అంశాలపై అధికారులు ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఎంఈఓ సామల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, ఐఈడి కో ఆర్డినేటర్ సాంబయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉత్తమ విద్యనందించేందుకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు విధిగా వార్శిక ప్లాన్, యూనిట్ ప్లాన్, పీరియడ్ ప్లాన్ రాయాలని, బోధన సమయంలో టిఎల్ఎం వినియోగించాలని ఆయన సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు వారాంతపు పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ ప్రకారం టైం టేబుల్ తయారు చేసుకొని తెలుగు, గణితం సబ్జెక్టుల్లో 90 నిమిషాల బోధన చేయాలని ఆయన పేర్కొన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రతినెల నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ ప్రగతి రిపోర్టును ఆయా స్కూల్ కాంప్లెక్స్‌ల్లో అందజేయాలని తెలిపారు. ఐఈడి సాంబయ్య మాట్లాడుతూ ములుగు వెలుగు యాప్, అబాస్ బయోమెట్రిలో ఉపాధ్యాయులు తమ హాజరును విధిగా నమోదు చేయాలని సూచించారు. చైల్డ్ ఇన్ఫోలో నమోదు కాని విద్యార్థులను త్వరితగతిని పూర్తిచేయాలని అన్నారు. ఎంఈఓ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ సిలబస్ ప్రకారం ఎఫ్ఎల్ఎన్ బోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ బాబురావు, ఆర్పీలు షర్మిల, రాజేశ్, సీఆర్పీ దేవెందర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డకు పెద్ద చదువులు భారమై

### బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినీ ఆత్మహత్య

### సాత్విక మృతితో లక్ష్మీదేవిపేటలో విషాదం

### అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

*వెంకటాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*

పేదింటి బిడ్డకు పెద్ద చదువులు భారమయ్యాయి. ఉన్నత చదువులు చదవాలి ఆశించినా నిరుపేద కుటుంబంలో పుట్టడమే శాపమైంది. తల్లిదండ్రులను డబ్బుల కోసం ఇబ్బంది పెట్టలేక అనుకున్న లక్ష్యాన్ని సాధించలేక సతమతమైన విద్యార్థిని బీరెల్లి సాత్విక (18) పురుగుల మందు త్రాగి గురువారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.., వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన బీరెల్లి రమేష్ కవిత దంపతుల కూతరు సాత్విక ఇంటర్ అనంతరం బిఎస్సీ అగ్రికల్చర్ చేసేందుకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ లో పేమెంట్ సీటు వచ్చింది. అక్కడే చదవాలని ఇష్టపడిన సాత్వికకు తల్లిదండ్రులు పీజు కట్టే స్తోమత లేకపోవడంతో తెలంగాణలోని వేరే కాలేజీలో చేర్పించే ఆలోచనలో ఉన్నట్లు తెలియడంతో మనస్థాపానికి గురై విద్యార్థినీ సాత్విక బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఎమర్జెన్సీ గడ్డిమందును సవించింది. అది గమనించిన కుటుంబ సభ్యులు ములుగు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనమేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం 7 గంటలకు మృతి చెందింది. సాత్విక మృతితో లక్ష్మీదేవిపేట గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. ఇంతటి విషాద సమయంలోను సాత్విక తల్లిదండ్రులు మృతురాలి కళ్లు, కిడ్నీలు, గుండె, లివర్‌ను ఆసుపత్రికి ఇస్తూ మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిర్ణయం తీసుకున్నారు. కాగా మృతురాలి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు వెంకటాపూర్ ఎస్సై తాజొద్దిన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## వెంకటాపూర్‌లో బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం

### తెలంగాణ గడ్డ కేసిఆర్ అడ్డా

### తెలంగాణలో బిజెపిని బొంద పెడతాం

### గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

*వెంకటాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను డబ్బులతో కొనాలనుకున్న బిజెపి వక్ర బుద్ధి మరోసారి రుజువైందని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బిజెపి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాజరైన గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డ కేసిఆర్ అడ్డాని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి బిజెపిని బొంద పెడతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కేసిఆర్ పాలనకు రోజు రోజుకు ప్రజాదారణ మరింతగా పెరిగిపోవడమే గాక దేశవ్యాప్తంగా ఆయన ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ దెబ్బ తీయాలనే కుటిలత్వంతో దొంగ దెబ్బ తీయాలనుకున్న బిజెపి ఊహించని రితీలో చుక్కెదురైందని తెలిపారు. బిజెపి ఎన్ని కుయుక్తులు చేసినా మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందుతాడని ఆయన పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై మొండి వైఖరి చూపిస్తుందని, పథకాలకు ఎలాంటి అభివృద్ధి నిధులు ఇవ్వకుండా కక్ష్య పూరితంగా పూరితంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.





# ములుగు వార్త

## బీజేపీ తీరును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో

### దిష్టి బొమ్మ దహనం

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

బీజేపీ పార్టీ చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో నిర్వహించి బీజేపీ



పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణా ఎమ్మెల్యేలను కొనాలనే బీజేపీ ప్రయత్నాన్ని తెలంగాణ బిడ్డలు తిప్పి కొట్టారని, తెలంగాణ సమాజం మొత్తం కేసీఆర్ వెంటే ఉన్నారని అన్నారు. కొనుగోలు కుట్రలు ఎన్ని చేసినా నాడు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు, నేడు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు చేసిన



ప్రయత్నాలను తెలంగాణ సమాజం మొత్తం ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, ఎంపీటీసీలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, అల్లి సుమలత శ్రీనివాస్, రాంనర్సయ్య, జాడి భోజా రావు, కాళ్ల రామకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి తూరుపాటి కుమార స్వామి తండ్రి రెడ్యాలు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రెడ్యాలు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్దిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట మట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇ ర్స వడ్ల వెంకన్న, జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, ఆయూబ్ ఖాన్, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేంధర్, వావివాల చిన్న యల్లయ్య, చిన్న బోయిన పల్లి గ్రామ సర్పంచ్ వినయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కౌన్సిల్‌లో సమస్యలపై నిలదీత..

**జనగామ, అక్టోబరు 27, ప్రభాతవార్త:**

జనగామ పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన గురువారం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు సమస్యలపై నిలదీశారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ జక్కుల అనిత మాట్లాడుతూ వార్డులో పనులుజరగడంలేదని, అధికార పార్టీకి తమకు పనులు ఒకేసారి మంజూరు కాగా అధికార పార్టీ పనులు నిర్వహించారు కానీ తమవార్డులో పనులు జరగడంలేదని తెలుపడంతో ఈవిషయమై కౌన్సిలర్ పాండు, అనిత మధ్యలో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు అందరూ కూడా పోడియం ముందు బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం కౌన్సిలర్ తాళ్ల సురేష్‌రెడ్డి మాట్లాడుతూ వార్డులో పనులు ఎంతవరకు వచ్చాయో ఎక్కడెక్కడ ఏమి జరిగినా వివరాలు తెలుపాలన్నారు. కౌన్సిలర్ సమద్ మాట్లాడుతూ అమ్మబావి ప్రాంతంలోగల వైన్‌షాపులో రోడ్డుమీదికి వచ్చి నిర్వహిస్తున్నారని, దీంతో మహిళలకు, పిల్లలకు చాలా ఇబ్బందికరంగా ఉందని, వెంటనే వైన్‌షాపుపట్ల చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలర్లు పాక రమ, నీలశ్రీజ మాట్లాడుతూ తమవార్డులో జరిగేపనులకు వేరేవారి పెత్తనం ఎందుకని, తమ వార్డులో రోడ్డుకోసం నిధులు మంజూరు అవుతుందని మధ్యలో స్థూపం కట్టడం సమంజసం కాదని, వెంటనే తొలగించాలని కోరారు. మంత్రిసుమలత మాట్లాడుతూ వార్డులోని సమస్యలపై ఎన్నిసార్లు చెప్పినా ఏ పని కావడం లేదని కౌన్సిల్‌కు వచ్చి ఉపయోగం ఏమున్నదని ప్రశ్నించారు. పేర్ని స్వరూప మాట్లాడుతూ వార్డులో పారిశుధ్య పనులు కావడం లేదని, పార్కులో కూడా ఎటువంటి అభివృద్ధి జరగడంలేదన్నారు. కౌన్సిలర్ వాంకుడోతు అనిత మాట్లాడుతూ తమవార్డులో కరెంటుపోల్స్ లేకపోవడం వల్ల ఇబ్బంది అవుతుందని, వెంటనే పోల్స్ మంజూరు చేయాలని కోరారు. కౌన్సిలర్ చందర్ మాట్లాడుతూ మావార్డులో గతంలో చెప్పిన పనులే ఇప్పటివరకు కూడా పూర్తికాలేదని, ఇప్పటికైనా వార్డులో పనులు జరిగే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా వార్డులో కుక్కలు, పందులు, కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వాటి పరిష్కారంపట్ల చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ వైస్‌చైర్మన్, టీపీవో, సానిటరీ ఇన్స్పెక్టర తదితరులు పాల్గొన్నారు.



# తల్లిని కోల్పోయిన కుటుంబానికి ఉపాధ్యాయుల తోడ్పాటు



**చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

తల్లిని కోల్పోయిన బాధిత కుటుంబానికి మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తోడ్పాటును అందించారు. గ్రామానికి చెందిన గుల్లపల్లి నాగరాణి అనే మహిళా ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈమె ఇద్దరి కూతుళ్ల శ్రావణి, సిందులో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. తండ్రి సాంబయ్య అనారోగ్యానికి గురికాగా తల్లి అకాల మరణం చెందింది. దీంతో పేదరికానికి తోడు తల్లి అకాల మరణంతో ఇద్దరు కూతుళ్ల బిక్కు బిక్కుమంటూ ఉండిపోయారు. బాల్యంలోనే తల్లిని కోల్పోవడంతో కూతుళ్ల కన్నీరు మున్నీరుగా విలపించారు.

కాగా ఈ ఘటన పట్ల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ద్రిగ్భాంతిని వ్యక్తం చేసి కుటుంబానికి తమవంతు సహకారం అందివ్వాలని ముందుకు వచ్చారు. ఈ మేరకు పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో అందరి సహకారంతో పోగు చేసిన రూపాయలు 30వేలు వారి కుటుంబానికి అందించి మనోధైర్యం కల్పించారు. ఉపాధ్యాయులు సహకారం ఇవ్వడం పట్ల గ్రామస్తులు వారిని అభినందించగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారావు, ఉమారాణి, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, సుందర్, మురళి, రవీందర్, నీల, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ తదితరులు ఉన్నారు.

## ప్లాంటిగ్ అభివృద్ధి పనులను
# పరిశీలించిన కుడా చైర్మన్ ప్రావీణ్య
### కుడా మడిపల్లిలో నవంబర్ 13న ప్లాట్ల వేలం

**ప్రభాతవార్త,పోచమ్మమైదాన్**

గ్రేటర్ మహానగరంలో నవంబర్ 13న కుడా ఆధ్వర్యంలో నిర్వహించనున్న లేఅవుట్ ప్లాట్‌ల విక్రయం సందర్భంగా కొనసాగిస్తున్న ప్లాటింగ్ అభివృద్ధి పనులను కుడా వైస్ చైర్మన్, నగర కమీషనర్ ప్రావీణ్య గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి కొనసాగుతున్న లే ఔట్ ప్లాట్ల అభివృద్ధి పనుల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ నవంబర్ 13న కుడా ఆధ్వర్యంలో మడిపెల్లిలో లే ఔట్ చేయబడిన 100 ప్లాట్లను విక్రయించడం జరుగుతుందని ఆసక్తి గల వారు ఇట్టి ప్రక్రియలో పాల్గొని ప్లాట్లను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావ్, హార్టీ కల్చర్ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో బీజేపి పతనం ప్రారంభమైంది
### ప్రభుత్వ ఏర్పాటులో ప్రజలే కీలకం
### కొనుగోళ్ళతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం
### సిగ్గుచేటు : జడ్పీ చైర్మన్ సుధీర్

**భీమదేవరపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

తెలంగాణలో బీజేపీ పార్టీ పతనం ప్రారంభమైందని జడ్పీ చైర్మన్ సుధీర్ ఎద్దేవా చేశారు. గురువారం మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ పాల్గొనగా అంబేద్కర్ చౌరస్తా వద్ద టీఆర్‌ఎస్ కార్యకర్తల బీజేపి పార్టీ ప్రభుత్వం పై ధర్నా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలే ఓటర్లుగా ప్రభుత్వ ఏర్పాట్లు కీలకంగా వ్యవహరిస్తారని గుర్తు చేశారు. కానీ బీజేపీ పార్టీ కొనుగోళ్ల ద్వారా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అడ్డదారుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరిక సిగ్గుచేటన్నారు. రాజగోపాల్ రెడ్డి 18 వేల కోట్ల కాంట్రాక్టుతో బీజేపిలో చేరి మునుగోడుపై ఎన్నికల్లో గెలవాలనే తపనతో కోట్ల రూపాయలతో టీఆర్‌ఎస్ నలుగురి ఎమ్మెల్యేలను కొనుగోళ్లతో పదవీ చేపట్టాలని కోరిక ద్వారా బీజేపి పార్టీ పతనం ప్రారంభమైందని నిప్పులు చెరిగారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీ విజయం తప్పదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముల్కనూర్ ఎంపీటీసీ సట్ల రఘుపతి టీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం సదానందం ఎర్రబెల్లి గ్రామ సర్పంచ్ రాజ్‌కుమార్ టీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు సత్యవతి మల్లారం సర్పంచ్ అనితరమేష్ సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సంఘ సంపత్ నవాబ్ బాషా జయంతి టీఆర్‌ఎస్ మండల యువజన ప్రచార కార్యదర్శి గుడికందుల రాజు, గుడికందుల పూర్ణచందర్ నర్సింగాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు సుకుమార్, తదితర టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు వ్యాపార రంగాల్లో రాణించేందుకు ప్రణాళికలు రూపొందించాలి
### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పేదరిక నిర్మూలన కొరకు ప్రభుత్వం మహిళా సంఘాలను ఏర్పాటుచేసి సంఘటిత పరుస్తున్నదని మహిళలు ఆర్థికాభివృద్ధిలో సాధికారతను సాధించేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో స్త్రీనిధి కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా స్త్రీనిధి కింద తీసుకున్న రుణాల రికవరీ పెంచాలని సూచించారు. తీసుకున్న రుణాలపై అవగాహన పెంచుతూ రుణాలను వృధా చేయనీయకుండా వ్యాపారాలలోపెట్టుబడి పెట్టి రాణించే విధంగా అవగాహన పరచాలన్నారు. ప్రతీ మండలంలో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై మహిళా సంఘాలకు శిక్షణను ఇచ్చి వ్యాపారాలలో రాణించేవిధంగా అధికారులు ప్రోత్సహించాలనానరు. ఉదాహరణగా మహబూబాబాద్‌లో మిర్చి, కేసముద్రంలో పసుపు, తాండూరులో కందులు, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో నాటుకోళ్ల పెంపకం, చేపల పెంపకం వంటి యూనిట్లపై సమీక్షించారు. ప్రతీ మండలం ఐదు యూనిట్లను లక్ష్యంగా తీసుకోవాలని మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయిస్తూ వారి ఆర్థిక పురోగతికి చేయూత ఇవ్వాలన్నారు. విజయ డైయిరీ సంస్థ సహకారా అందిస్తుందని, మహిళాఉత్పత్తుల మార్కెట్‌కు చేయూత అందిస్తుందన్నారు. అదేవిధంగా జిల్లాలో 200మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి కోరుకున్న రకంలో రెండు పాడిగేదెల చొప్పున బీమా సదుపాయం కల్పిస్తూ 400పాడిగేదెలను అందించడం జరుగుతుందన్నారు. చిన్నతరహా పరిశ్రమలలో రాణిస్తున్న పలువురి విజయగాథలను కలెక్టర్ వివరించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, విజయ డైయిరీ ఉపసంచాలకులు ధనరాజ్, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ నిర్మల, జోనల్ మేనేజర్ సంధ్య, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి
### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్తః**

వానాకాలం ధాన్య సేకరణకు జిల్లాలో 240 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అన్ని ముందస్తు ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో, వారి అనుబంధ శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 1.84 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి అంచనా మేరక ఉ జిల్లాలో 240 కొనుగోలు కేంద్రాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 151, ఐకెపి ఆధ్వర్యంలో 70, జిసిసి ద్వారా 14, మెప్మా ద్వారా 2, డిఎఫ్‌పిసిఎల్ ద్వారా 3 కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కే ంద్రంలో రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చాలని, అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడ టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్, తేమశాతం నిర్ధారణ మిషన్లు, డిజిటల్ కాంటాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి, అధికారులు నర్సింహారావు, సన్యాసయ్య, ఖుర్షీద్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, ఆర్టీవో రమేష్ రాథోడ్, మెప్మా పిడి ప్రసన్న రాణి, రైస్ మిల్లుల ప్రతినిధులు వి. వెంకటేశ్వర్లు, వి. నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, మహావీర్, తదితరులు పాల్గొన్నారు.



# నలుగురు ఎమ్మెల్యేలు నాలుక గీక్కోడానికి కూడా పనిచేయరు

**ఫాంహౌజ్,పైసలు,ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పోలీసులు**

**కేంద్ర బలగాలు వస్తున్నారనే రాష్ట్ర పోలీసులతో పట్టివేత**

**మునుగోడులో గెలవడానికి బీజేపీపై బురదజల్లే ప్రయత్నం**

**హుజురాబాద్ ప్రభారీ,తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్ బాబు**

*వరంగల్ అక్టోబర్ 27ప్రభాతవార్త:*

మునుగోడు ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భారతీయ జనతాపార్టీ పై బురదజల్లే ప్రయత్నం దుష్ప్రచారన్ని చేస్తున్నాడని బీజేపీ హుజురాబాద్ నియోజకవర్గ ప్రభారి, వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు ఆరోపించారు. మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘంలో బీజేపీ అధ్వర్యంలో మొయినాబాద్ ఫామ్ హౌస్



లో ఎమ్మెల్యేలను వందల కోట్లు పెట్టి కొనుగోలు చేస్తుందని టిఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని నిరసిస్తూ కేసిఆర్ దిష్టి బొమ్మదగ్ధం చేశారు. మునుగోడు లో ఆక్రమ్మఆ గెలిచేందుకు టిఆర్ఎస్ పార్టీ ఆక్రమాలకు పాల్పడుతుందని అక్కడ ఓటర్లను టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలంగాణలో పాలన అస్తవ్యస్తమైందని కేవలం నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే బీజేపీ ఎట్లా అధికారానికి వస్తుందో కూడా తెలియని మైకంలో ఉన్నారని అన్నారు. బీజేపీనీ ఎదుర్కోలేకనే అసత్య ప్రచారలు చేస్తున్నారని వందల కోట్లుపెట్టి టిఆర్ఎస్ ఎమ్మెల్యే దద్దమ్మలను కొనుగోలు చేసేంత బుద్ధి తక్కువ పని మరొకటి ఉండదని అన్నారు. ఆ వంద కొట్టు పెడితే రాష్ట్రంలో ఉన్నత అభివృద్ధి జరుగుతుందని ఈమాత్రం ఇంగిత జ్ఞానం లేకపోవడం శోచనీయం అన్నారు. కేసీఆర్ కేటీఆర్ తానా అంటే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు గొర్రె మందల్లా తాంధానా అంటున్నారని ఎద్దేవా చేశారు. మునుగోడులో మొదట మునిగేది టిఆర్ఎస్ పార్టీయేనని అంతిమంగా బీజేపీదే విజయం ఖాయమని హెచ్చరించారు. దేశానికి దశ దిశ నిర్ధేశించే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ లాంటి



మహానుభావుల దిష్టి బొమ్మ దగ్ధం చేయడం సిగ్గు చేటన్నారు.

## జీవక్రియ వ్యాదుల నివారణపై శిక్షణ కార్యక్రమం

**ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్.రాజన్న**

*మామునూర్, అక్టోబర్ 27ప్రభాతవార్త:*



కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్‌లో వెటర్నరీ పారా స్టాఫ్ కి పశువులలో వచ్చే మెటాబాలిక్ డిసీజెస్ వాటి నివారణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం పశువైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.అమృత్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డా.ఎన్ రాజన్న ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మాట్లాడుతూ పాడి పశువులు ఈనిన తర్వాత పాల జ్వరము ఎండు వాతం అనేటు వంటి రోగాలు వస్తూ ఉంటాయి. ఈ రోగము సంకర జతి లేదా 10 లీటర్లు కన్నా ఎక్కువ పాలు ఇచ్చేటువంటి పాడి పశువులు ఈనిన 72 గంటలలోపు వస్తుంది ఒకవేళ దానిని గుర్తించ కున్నట్లుయితే పాల దిగుబడి తగ్గిపోతుంది. పశువులు మరణించడానికి కూడా ఆస్కారం ఉందని వ్యాధి సోకిన పశువులు మేత తిన్నపుడు నోటినుండి కమ్మని వాసన వస్తూ ఉంటుంది కాబట్టి రైతుకు ఆర్ధికంగా నష్టం కలిగిస్తుంది. పాల జ్వరము, ఎండు వాతము డొర్రెల్లో వచ్చే ప్రెగ్నెన్సీ టిక్సి మియా వాటి లక్షణలు వ్యాధి నివారణ చర్యల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈశిక్షణ కార్యక్రమంలో వరంగల్ హన్మకోండ జిల్లాలకు చెందినటు వంటి పశువైద్య పారా స్టాప్, కెవికె శాస్త్రవేత్తలు డా.సౌమ్య, డా.బి. రవీందర్ డా.శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

## కార్మికల బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

**బిఎన్ఆర్కెఎస్ డివిజన్ కన్వీనర్ నరేందర్**

*మామునూర్ అక్టోబర్ 27 ప్రభాతవార్త:*

భవణనిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్తాపకులు కామల్ల అయిలయ్య ఆదేశవాల మేరకు హన్మకొండ డివిజన్ కన్వీనర్ జి.నరేందర్ ఆద్వర్యంలో ఈ నెల 31న చేపట్టే బైకన ర్యాలీకి సంబందించిన కరపత్రాలను డబ్బాల కార్మికుల అడ్డా వద్ద నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఎన్ఆర్కెఎస్ కార్మిక సంఘం వ్యవస్తాపకులు కామల్ల అయిలన్న కార్మిక సంఘం సంక్షేమం కోసం హక్కుల సాదనకై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడానికి చేపట్టే బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యతతోనే కార్మికులు ముందుకు వెల్లాలని అప్పుడే కార్మికుల సమస్యలు పరిష్కరించ బడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల రాజు, బొంతల సుమన్, కుమారస్వామి, ఘోశాల రాజు, అడ్డా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కుటిల రాజకీయాలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం

*మామునూర్ ,అక్టోబర్ 27 ప్రభాతవార్త:*



గ్రేటర్ వరంగల్ 43డివిజన్ పరిధిలోని మామునూర్ గ్రామంలో వర్ధన్నపేట శాసన సభ్యులు తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ ఆదేశాల మేరకు స్థానిక కర్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ ఆద్వర్యంలో బిజెపి ప్రజాస్వామ్య వ్యతిరేకంగా విధానాలను అవలంబిస్తూ కోట్లరూపాయల డబ్బుతో ఎమ్మెల్యేలను కొనేందుకు కుటిల రాజకీయాలకు నిరసనగా వరంగల్ ఖమ్మం హైవేపై ధర్నాచేసి బిజెపి ధిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనన అధ్యక్షుడు అక్కపెల్లి స్పందనన గౌడ్, సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు గ్రామ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులు గ్రామ పార్టీ సభ్యులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపెండ్యాల సర్పంచ్‌పై ఎస్సీ ఎస్టీ కేసు నమొదు చేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కనకల రాజయ్య**

*వేలేర్ అక్టోబర్ 27 ప్రబాతవార్త:*



చిన్నపెండ్యాల గ్రామ సర్పంచ్ ఉన్నత కులంకు చెందిన వాడై అహాంకారంతో షెడ్యెల్ క్యాస్ట్ బిడ్డలను ఉద్దేశ పూర్వకంగా చిన్న చూపు చూడడం సరైన పద్దతి కాదని ఎమ్మా ర్పీఎస్ మండల నాయ కులు కనకల రాజయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన చిన్నపెండ్యాల గ్రామ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి జీవనోపాది కోసం గ్రామంలోని బాలాజి వైన్స్ వద్ద క్యాంటీన్ నడుపుకుంటున్న అందె బన్నీ తండ్రి విధ్యాసాగర్ షెడ్యూల్ కులానికి చెందిన కారణంచేత గురువారం రాత్రి అతని క్యాంటీన్ కు వచ్చిన సర్పంచ్‌ను చూసి కుర్చీనుండి లేవలేదన్న కారణంచేత కులం పేరుతో వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్దతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే చలుపూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా స్టేషన్ ఘన్‌పూర్ ఎసిపి సమక్షంలో విచారణ చేపట్టడం జరిగిందని అన్నారు. కులం పేరుతో దూషించిన సర్పంచ్ మామిదాల లింగారెడ్డిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాదితుడు బన్నీ, ఎమార్పీఎస్ నాయకులు జోగు మల్లయ్య, శ్రీను, అక్కల శంకర్, యూత్ నాయకులు కొయ్యడ రాజేశ్, కనకం సాంబరాజు, కురునపెల్లి అజయ్, పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## బీజేపీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తోంది

**66వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్**

*హసన్‌పర్తి అక్టోబర్ 27ప్రభాతవార్త:*



బీజేపీ కుట్రపూరిత రాజకియాలు చేస్తోందని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోబాలకు గురి చేసి కొనుగోలు చేసేందుకు భారీ కుట్రకు తెరలేపిన బీజేపీ నీచ రాజకియాలకు నిరసనగా వరంగల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు, వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ సూచన మేరకు 66వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం హసన్‌పర్తి కేంద్రంలో దిష్టిబొమ్మ దహనం, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెట్.పి.టి.సి ఎం.పి.టి.సి లు కార్పొరేటర్లు, వివిధ చైర్మన్లు, డివిజన్ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు గొప్పవి

**వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్**

*వరంగల్ క్రైం 27ప్రభాతవార్త:*



పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే వారికి అసలైన ఘన నివాళి అని వరంగల్ ఏపీసీ కలకోట గిరికుమార్ అన్నారు. గురువారం మిల్స్‌కాలని పోలీస్ స్టేషన్లో ఇన్సెపెక్టర్ ముస్క.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలతో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు. ఈ సంస్కరణ వారోత్సవాలంలో సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ పై స్టేషన్లో గల వివిధ విభాగాలపై చక్కటి అవగాహన కల్గించారు. దేశానికి సరిహద్దుల్లో సైనికులు ఎలాగో ఇక్కడ మనకు పోలీస్‌లు అలాగా విధులు నిర్వహించడంతోనే మనము హాయిగా ప్రశాంతంగా నిర్బయంతో ఉండడానికి కారణం అన్నారు. సమాజంలో అతి గౌవర ప్రాధమైన ఉద్యోగాల్లో పోలీస్ ఒకటని, చట్టాల గురించి చట్టాల పరిధి అవగతం చేసుకోవాలని అన్నారు. చిన్నప్పటి నుండి పోలీస్ ఉద్యోగం ఒక్కటే కాకుండా ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అన్నారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడు కూడూ అండగా ఉటుందని, విధినిర్వహణలో ప్రాణాలు వదిలిన వారి ప్రాణత్యాగం వ్యంర్థ కాదని,అన్నీ ఉద్యోగాలకల్లా పోలీస్ ఉద్యోగం కుటుంబానికి, వ్యక్తిగత జీవితానికి కఠినంగా ఉటుందని తెలిపారు. 1969 భారత్ చైనా యుద్ధం చివరిలో కొంత మంది ఆధికారులు వీకోచిత పోరాటన్ని గుర్తుగా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్సైలు స్టేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

## భవణనిర్మాన కార్మిక సోస్టర్లు ఆవిష్కరణ

*హసన్‌పర్తి అక్టోబర్27 ప్రభాతవార్త:*

హసన్‌పరిర్త మండల కేంద్రంలో భవణ నిర్మాణ కార్మిక ఫోస్టర్ సిఐటియు మండల కార్యదర్శి పుల్ అశోక్ ఆద్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డ్ నుండి సంక్షేమ పధకాలు కార్మికులందరికి వర్తింప జేయాలని కోరడం జరిగింది. అదేవిదంగా నవంబర్ 8,9న మహబూబాబాద్ లో జరగబోయే రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి కోరారు. ఈ సమావేశంలో మహ్మద్ షబ్బీర్ స్వామి రమేశ్, కృష్ణస్వామి, సదానందం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## రవాణారంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నర్మెట, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నర్మెట మండలకేంద్రంలో గురువారం ట్రాన్స్ ఫోర్ట్ రంగా ఆటో కార్మికుల సమావేశం గోపగోని రవి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ట్రాన్స్ పోర్ట్స్ రంగం జిల్లా బాధ్యులు సుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని



కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించని కారణంగా స్వయం ఉపాధికోసం రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమంకోసం సమగ్రమైన విధానంతోరవాణారంగ కార్మికుల సంక్షేమంకోసం సమగ్రమైన విధానంతో రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి పీఎఫ్, ఈఎస్ఐ, పనిభద్రత, సరియైన పని గంటలు కల్పించి వారిని ఆదుకోవాలన్నారు. నవంబర్ 2నజనగామ జిల్లా కేంద్రంలో జరిగే ట్రాన్స్ పోర్ట్ రంగం జనగామ జిల్లా ప్రధాన మహాసభను జయప్రదం చేయాలని, ఈ మహాసభకు అన్నిరకాల రవాణా రంగ కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బోయిని లింగం, బానోతు బొక్క, ఇట్టమైన కరుణాకర్, కందకట్ల నరేష్, పాతూరి శేఖర్, కందకట్ల ఆంజనేయులు, చంద్రకాంత్, ప్రజ్ఞాపురం కరుణాకర్ పాల్గొన్నారు.

## బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం

**రఘునాథపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలో బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను టీఆర్ఎస  మండల యూత్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్‌గౌడ్ మాట్లాడుతూ తెరాస పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలుకు నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మను నాయకులు, కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కోశాధికారి శివరాత్రి రాజు, మండల నాయకులు బిర్రు మధు, కందుకూరి మల్లేశ్, నాగరాజు, యాకుబ్, కందుకూరి రాజు పాల్గొన్నారు.



## మోడీ దిష్టిబొమ్మ దగ్ధంచేసిన తెరాస నాయకులు

**జఫర్‌గడ్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు కుతంత్రాలు పన్నుతున్న బీజేపీ ప్రభుత్వం వైఖరికి నిరసనగా టీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా తెరాస పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం అహంకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేయాలనే కుతంత్రంతో, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పడగొట్టడానికి నలుగురు ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టడం అవివేకం అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వైఖరిని మార్చుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ-శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి ఎడ్ల రాజు, ఎంపీటీసీలు జ్యోతి రజిత, యాకయ్య, ఇల్లందుల స్రవంతి, మొగిలి, గ్రామశాఖ అధ్యక్షులు కుల్ల రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవు..

### - చౌరస్తాలో బీజేపీ దిష్టిబొమ్మ దహనం

**జనగామ టౌన్,అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని, త్వరలో తెలంగాణ ప్రజలు బీజేపీ పార్టీని బొందపెడతారని జడ్పీచైర్మన్, జిల్లాపార్టీ అధ్యక్షులు సంపత్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో టీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా, బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్‌పార్టీ నాయకులతో జడ్పీచైర్మన్, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం టీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తూ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తంచేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు భారీ కుట్రకు తెరతీసిన బీజేపీ కుట్రలకు నిరసనగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, నిమ్మతి మహేందర్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, మల్లిగారిరాజు, మబ్బు ఉదయ్, యాదగిరిగౌడ్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండలపార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి..

**జనగామ టౌన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నేడు(శుక్రవారం) తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వనమోదు కార్యక్రమం చేపట్టగా కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ఇంటర్మీడియట్ కళాశాలలోమధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసి కళాశాలలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి విద్యార్థులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు రమేష్, దొడ్డి సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింట ప్రచారంలో రఘునాథపల్లి నేతలు

**రఘునాథపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపే నియోజకవర్గం అభివృద్ధికి మలుపని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే రాజయ్యతో రఘునాథపల్లి మండల టీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు నామపూర్ గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెరాస అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సీఎం అయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి భారతదేశంలో ఉన్న రాష్ట్రాలన్నీ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివిధ రాష్ట్రాల ప్రజలు కావాలని కోరుతున్నారని, అందుకోసమే కేసీఆర్ టీఆర్ఎస్‌పార్టీని బీఆర్ఎస్‌పార్టీగా జాతీయస్థాయికి విస్తరించారని తెలిపారు. మునుగోడు ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన తరువాత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టి 18వేలకోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయాడన్నారు. కార్యక్రమంలో జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్‌గుప్తా, టీఆర్ఎస్ పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్, ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, సమన్వయ కర్త మడ్లపల్లి సునీత రాధాకృష్ణ, తిప్పారపు రమ్య బాబురావు, బీసీ సెల్ అధ్యక్షులు కేమిడి రాజు, తిరుపతినాయక్, వెంకటేష్, బాలు పాల్గొన్నారు.



## జన్మదినం సందర్భంగా రక్తదానంచేసిన మంతెనమణి

**జనగామ టౌన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరు వారి వారి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జనగామ పట్టణ ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్ కోరారు. జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా అత్యవసర సమయాలలో ఆపరేషన్‌నిమిత్తం అతనిది ఏర్పాటు లక్ష్యంగా గురువారం జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, గర్దాస్‌అనిల్, వడ్డెపల్లిసాయికిరణ్, గోల్కొండ నరసింహారావు రక్తదానంచేసి యువతకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జనగామ పట్టణ ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు గుర్రం నాగరాజు పాల్గొని రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణపత్రాలు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంచేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్‌ను అభినందించారు. ప్రతీ ఒక్కరు వారి వారి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయాలని ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జనగామ అమ్మఫౌండేషన్ సలహాదారుడు వంగ భీమ్‌రాజ్, టీవీవీ రాష్ట్ర నాయకులు బొట్లసుమతి, జనగామ ఫౌండేషన్ టీం కొయ్యడ రవి, ఎర్రం శివ, మార్త వీరేందర్, బింగి నరసింహులు, అంజన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యేల కొనుగోళ్లపై టిఆర్ఎస్ నిరసనలు

-కాటారం కూడలిలో

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం, బిజేపి టిఆర్ఎస్ పార్టీ నలుగురు ఎమ్మెల్యే కొనుగోళ్ల విషయమై తీవ్రంగా నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో నిరసించారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. తెలంగాణ శాసన సభ్యులను కొనాలకోవడం బిజేపి నీచ రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగిల్‌విండో ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, టిఆర్ఎస్ మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కుడుదుల రాజబాపు, నరివెద్ది శ్రీనివాస్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు అలుబాక సుజాత, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు దోలి అర్జయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాలలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*చిట్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేస్తూ పట్టుబడ్డ బిజేపి నేతల వ్యవహారాన్ని నిరసిస్తూ టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రదానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, ప్రధాన కార్య దర్శులు మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, మెరుగు సంపత్, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, రమణా చారి, యుగేంధర్, రాకేష్, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించాలి

*దుగ్గొండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

విద్యార్థుల నైపుణ్యం పెంపొందించాలని మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ అన్నారు. మండలంలోని మర్రిపల్లి, మల్లంపల్లి, కేజీవీబీ పాఠశాలలో గురువారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అభ్యాసన సామార్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం పాటుపడాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి భోధన తీరును తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠ్యభోదన పరిశీలించారు. చదువుల్లో వెనుకబడిన వారిపైన ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు చదవడం రాయడం వచ్చే విధంగా చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళికతో ఉపాధ్యాయులకు బోధించాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, దినకర్, కవిత, వీరన్న, సిఆర్‌పిలు శోభన్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## అఘాయిత్యాలు అరికట్టడంలో పాలకులు వైఫల్యం

*నల్లబెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మహిళలపై నిత్యం జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్త సుధ అధ్యక్షతన మండల కేంద్రంలో గురువారం జరిగింది. ఈ కార్యవక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రాగ సుధ మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన ఆడవాళ్లను ఆటవస్తువులుగా చూస్తు కార్పొరేట్ శక్తుల లాభాల కోసం అంగాంగ ప్రదర్శనలు నిర్వహించి మహిళలపై వేదింపులు, మానభంగాలకు, ఆత్మహత్యలకు హత్యలకు పరోక్ష కారణం పాలకులు అవుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలు సైతం మహిళలకు అనుకూలంగా అమలు చేయకుండా నేరాలు, ఘోరాలకు పాల్పడే వారికి వత్తాసు పలికే విధంగా పాలకులు నిర్వహిస్తున్నారని ఇలాంటి పరిస్థితిల్లో మహిళలు అభలలు కాదు సబలలు అని నిరూపించుకొని తమకు తాము రక్షించుకోవడం కోసం తిరగబడాలని ఆమె సూచించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండి అందుకోసం స్వయ రక్షణ తిరుగుబాటుకు సిద్దపడాలని ఆమె పిలుపునిచ్చారు. పాలకులు ప్రకటణలకే పరిమితం కాకుండా మహిళలను రక్షించేందుకు కఠినమైన చట్టాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు శోభ, రాజమ్మ, శ్రీజ, కళ, కళ్యాణి, రజిత, భవాణి, సరిత, రేణుక, శైలజ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

*నల్లబెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన ఆవునూరి ఈశ్వరమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న స్పూర్తితో స్థానిక వార్డు సభ్యుడు పరికి నవీన్ 50కిలోలు, రుద్రగూడెం గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డి 25 కిలోలు హోమ్‌గార్డు చిరంజీవి 25 కిలోలు మొత్తంగా క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి గురువారం అందజేశారు. అనంతరం కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధు, సుమంత్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*టేకుమట్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడు ఉప ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పెరుగుతున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని, ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాల్సిన అవసరం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వనికి లేదని, అసత్యపు ఆరోపణలు చేయడం టిఆర్ఎస్ ప్రభుత్వనికి సరైనది కాదని వాస్తవాలు తెలుసుకోవడం మాట్లాడాలని బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు కోలుగూరి రమేష్ కిసాన్ మోర్చా నాయకులు సంపత్ రావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గుర్రపు నాగరాజు, ఒజ్జ అజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్యారం బోర్డులు అందజేసిన గ్రామీణ వైద్యులు

*మల్హార్‌రావు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలోని రామారావుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్తులకు గురువారం గ్రామీణ వైద్యులు తెలంగాణ ఆర్‌ఎంపి, పిఎంపి మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యారం బోర్డులు అందజేశారు. ఈసందర్భంగా గ్రామీణ వైద్యులు మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటపాటల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం వెల్లివిరుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు క్కుడపు అశోక్, ప్రధాన కార్యదర్శి శనిగరం రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, సీసీయర్ వైద్యులు వొన్న తిరుపతి రావు, ఎండి అజీమ్, మధు, ఉపాధ్యాయులు మహేష్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్హార్‌లో బిజేపి దిష్టిబొమ్మ దగ్ధం చేసి టిఆర్ఎస్

*మల్హార్‌రావు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు బిజేపి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. డబ్బులతో ఎమ్మెల్యేలు కొనేందుకు చేసిన ప్రయత్నం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ఈనిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బండి రాజయ్య, నాయకులు కోట రవి, దేవర్నేని రాజేశ్వర్ రావు, బూడిద మల్లేష్, వాల యాదగిరి రావు, బూడిద సదానందం, గుమ్మడి రవి, అర్ని సత్యనారాయణ, తోట రాజేశ్వర్ రావు, మెడ తిరుపతి, నారమల్ల నవీన్, గట్టయ్య, ఇనుముల సతీష్, తాండ్ర సదానందం, బూడిద సతీష్, సిద్ధుల ఓదేలు, కామ శంకర్, బొబ్బిలి రమేష్, పంతకాని వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

ఆశా వర్కర్‌ను పంచాయతీ సమావేశానికి పిలిపించి దూషించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ముందు గురువారం ఎబిఎస్‌ఎఫ్, ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ పర్లపల్లి సరళను స్థానిక గ్రామ పంచాయతీ సమావేశానికి హాజరైన సరళను దూషించడంపై గ్రామ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తిక్, శ్రావణ్, వినయ్, ప్రశాంత్, బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ నియామకం కోసం అర్హత సాధించిన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని జీఎం బళ్లారి శ్రీనివాసరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఉచిత శిబిరాను నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఆసక్తి కలవారు ఈనెల 31లోపు సింగరేణి జీఎం కార్యాలయంలో తమ ధరఖాస్తులను అందజేయాలని కోరారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



తెరాస ప్రభుత్వంను అస్థిర పరచాలని కుట్ర చేస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసే విధంగా టిఆర్ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు తెరలేపి నీచ రాజకీయాలకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధుకు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



టీపీసీసీ సభ్యుడిగా నియమించబడిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన చల్లూరి మధును గురువారం పట్టణంలో నేతకాని సంఘం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని సివిల్ కాంట్రాక్ట్ర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చల్లూరి మధును నేతకాని సంఘం నాయకులు గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొక్కూరి చిన్న రాజయ్య, గోమాస భూమయ్య, జాడి అశోక్, మదన్‌మోహన్, బౌతు రాజేష్, రమేష్, దుర్గం బిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సాయం చేసిన నారాయణ రెడ్డి

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన తైనేని మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సింగిల్‌విండో ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు డోలి అర్జయ్య, గోగుల రాజేష్ ఉన్నారు.

## రోడ్లు ధ్వంసం అయినా పట్టించుకోరా...?

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణం నుండి చెల్పూర్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినప్పటికి సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్ ఆరోపించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా మంజూర్‌నగర్ వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం కావటంతో దుకాణదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా వాహనదారులు సైతం గుంతలు పడిన రోడ్డు నుండి వెళ్లటం కష్టంగా మారిందని అన్నారు. ప్రధాన రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారటం వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున తగు చర్యలు తీసుకోవాలని అరవింద్ కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రావణ్‌కుమార్, రాకేష్, సాయితేజ పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చేప్తారు



మొగుళ్ళపల్లి,అక్టోబర్27,ప్రభాతవార్త: మునుగోడులో ఓడిపోతామనే భయంతో, ప్రజల దృష్టి మరల్చడానికి ఎమ్మెల్యేల కొనుగోలుకు బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని హైదరాబాద్ వేదికగా సరికొత్త డ్రామాకు టిఆర్ఎస్ పార్టీ తెర లేపిందని,ఉప ఎన్నిల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చేప్తారని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రాం చంద్రరెడ్డి అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ... మునుగోడు ఎన్నికల తర్వాత డ్రామా ఆడుదామాని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్లాన్ చేశారని, ఓడిపోతామనే భయంతో ముందుగానే ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారం డ్రామా ముందుగానే అమలు చేశారాని ఆరోపించారు.ఈ వ్యవహారం పై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వామీజీలు, సాధుసంతంలపై దుర్మార్గమైన ప్రచారం చేస్తున్నారని, సనాతన ధర్మం,హిందూ దర్మంపై తప్పుడు సంకేతాలు ఇచ్చే కుట్రలలో భాగంగా ఇదంతా జరుగుతుందని దీన్ని హిందూ సమాజం క్షమించదన్నారు.ఈ సమావేశంలో బిజెపి భూపాలపల్లి నిమోజక వర్గ కన్వినర్ మోరె రవిందర్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యాక్షులు బలుగురి కిషన్ రావు,మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీను,దళిత మోర్చ జిల్లా ఉపాధ్యాక్షుడ బండారి తిరుపతి తదితులు పాల్గొన్నారు.

## బిజెపి కుట్రలను తెలంగాణ సమాజం గమనిస్తుంది



మొగుళ్ళపల్లి,అక్టోబర్27,ప్రభాతవార్త: బిజెపి పార్టీ టిఆర్ఎస్ ప్రభుత్వంపై చేస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బలుగురి తిరుపతి రావు అన్నారు.టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు, బిజెపి పార్టీ కుట్రలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ... బిజెపి పార్టీ ప్రజాస్వామిక బద్దంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ, ప్రభుత్వాలను కూలదోస్తు రాష్ట్రాలలో అధికారం చేజిక్కించుకుంటున్దని విమర్శించారు.ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికి అనేక అడ్డంకులు సృష్టిస్తుందని విమర్శించారు.ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న బిజెపి వైఖరిని ప్రజాస్వామిక వాదలు ఖండించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగ రావు,వైస్ ఎంపిపి పోలినేని రాజేశ్వర రావు,సర్పంచ్‌ల పోరమ్ మండల ఉపాధ్యాక్షుడు దానవేని రాములు,పెంతల రాజేందర్ రెడ్డి,గుడెపు శ్రీనివాస్, కొంకటి అరవింద్,పాశం స్వరూప పర్వాతాలు,ఉప సర్పంచ్ పడిదల సరోజన బాపురావు,నాయకులు సూర్నెని రవిందర్ రావు, బత్తిని శ్రీహరి,చంద్ర బోస్,పోతంగల్ జనార్దన్,చెక్క శ్రీదర్,దేవునూరి కుమార్,బండారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

టేకుమట్ల, అక్టోబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేసి కొనుగోలు చేయాలని చూడడం నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను డబ్బు ఎర చూపి కొనుగోలు చేయాలనుకోవడం సిగ్గుమాలిన చర్య అని సట్ల రవి గౌడ్ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని, నవంబర్ మూడున జరిగే మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్‌గౌడ్, సర్పంచులు పోలాల సర్వోత్తమ్‌రెడ్డి, మహేష్, పందుగ శ్రీనివాస్, నల్లబెల్లి రామా రవీందర్, చదువు మధుర మహేందర్‌రెడ్డి, చింతలపల్లి విజయ స్వామి రావు, అడగాని లతా రామారావు, ఎంపిటిసిలు పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి,, ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు తోట గట్టయ్య బందెల నరేష్, గువ్వాడి లక్ష్మణ్, పైడిపల్లి సతీష్, బొద్దు సదానందం, తుమ్మేటి సురేందర్ రెడ్డి, కుర్రె మల్లయ్య, కొండ్ర ఓదెలు, టిఆర్ఎస్ యూత్ నాయకులు నానవేన కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు

## ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలి

**- స్పెషల్ టీచర్ల ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొదుమూరి రమేష్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

స్పెషల్ టీచర్ స్ హోదాలో లోగడ 398 రూపాయల వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు ఎలాంటి ఇంక్రిమెంట్లు ఇవ్వకుండానే వారు పదవీ విరమణ చేశారని పనిచేసిన ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని స్పెషల్ టీచర్ల ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొదుమూరి రమేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ విశ్రాంతి భవనంలో పుప్పాల సంజీవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొదుమూరి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 1984లో ఏర్పాటుచేయబడిన స్పెషల్ టీచర్స్ హోదాలో పనిచేసిన ఉపాధ్యాయులకు వేతనంగా 398/- రూపాయలు ఇచ్చి వారికి ఎలాంటి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జివోఎంఎస్ నెం.28 తేది 01-03-2019 ప్రకారం నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చినట్లు మన తెలంగాణ ప్రభుత్వం 398 రూపాయల వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు బెనిఫిట్స్ మంజూరు చేయాలని డిమండు చేశారు. ఈ కార్యక్రమంలో కొండా లింగయ్య, నారా యణ, సహదేవ్, బ్రహ్మం, శంకర్ బాబు, బండి గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని నాశనం చేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుంది

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అహంకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేయాలని కుట్రలు చేస్తుందని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు బిజెపి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యబద్ధంగా రాష్ట్రంలో ఏర్పడిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బిజెపి ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు టీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి బిజెపిలోకి చేర్చుకోవడం కోసం కుట్రలు చేస్తుందని వీటిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, నాయకులు గద్దె రవి, గోగుల రాజు, మార్నేని రఘు, బోనగిరి గంగాధర్, పెద్ది సైదులు, దౌలాగర్ శంకర లింగం, దాసరి రావేష్, మార్నేని కిరణ్, ఖలీల్, శరత్, యాకయ్య, శివ, ఇస్మాయిల్, యేలేందర్, శంకర్ మేస్త్రీ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణీకులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

**- మహబూబాబాద్ డిపో మేనేజర్ జె. విజయ్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ప్రయాణీకుల సౌకర్యార్థం మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుండి బస్సులను ఇల్లందు నుండి వేములవాడ వరకు అలాగే గంధంపల్లి, బయ్యారం, మహబూబాబాద్, నర్సంపేట, హన్మకొండ, హుజూరాబాద్, కరీంనగర్ ద్వారా వెళ్లడం జరుగుతుందని మహబూబాబాద్ డిపో మేనేజర్ జె. విజయ్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇల్లందు నుండి ఉదయం 9:15 ని॥లకు బయలుదేరి మహబూబాబాద్ 10:15 ని॥లకు చేరుకొని అక్కడ నుండి వేములవాడకు మధ్యాహ్నాం 3:15 ని॥లకు చేరుకొని మరల 3:30 ని॥లకు అక్కడ నుండి తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్‌కు రాత్రి 8:30 ని॥లకు చేరుకుంటుందన్నారు. ఇల్లందు నుండి వేములవాడకు వెళ్లే పెద్దలకు ఆర్టీసీ చార్జి 260/-, పిల్లలకు 140/- ఉంటుందని, కావున ప్రయాణీకులు కార్తీక మాసంలో వేములవాడకు వెళ్లేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం

**- మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

ఇటీవల దేశంలోనే కాంగ్రెస్ పార్టీలో సోనియా గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించి దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖర్గేను ఎన్నుకోవడం ప్రజలు హర్షిస్తున్నారని మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసి వైస్ చైర్మన్ రాష్ట్ర అధికార ప్రతినిధి తేజావత్ బెల్లయ్యనాయక్ నివాసంలో అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన మల్లిఖార్జున ఖర్గే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మల్లిఖార్జున ఖర్గే గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి నేతగా ఎదిగిన వ్యక్తి అని ఇతర పార్టీలలో కొంతమంది వ్యక్తులు చెప్పిన వారికే పదవులు లభిస్తాయన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నమల్ల వెంకటస్వామి, లింగాల వీరభద్రం, చెన్నా సీతారాములు, తేజావత్ శంకర్ నాయక్, గాడిపల్లి వెంకన్న, కర్ణాకర్, యుగంధర్, నరేష్, పాల్గొన్నారు.



## యువత భవిష్యత్తును కాపాడడం మనందరి బాధ్యత

**- ఎస్సై సంతోష్**

*మరిపెడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

యువత చెడు మార్గాన్ని ఎంచుకోకుండా మంచి మార్గాన్ని ఎంచుకునే విధంగా తీర్చిదిద్దడం పెద్దలుగా మనందరి బాధ్యత అని ఎస్సైలు సంతోష్, ఝాన్సీలు అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో మనలో మార్పు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గంజాయి పండించడం, సేవించడం, రవాణా చేయడం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నిర్వీర్యం చేసుకోవద్దని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

## మునుగోడు మీదున్న మమకారం మానుకోట మీద లేకపాయే?

**- ఎన్నికల ప్రచారంలో ఉన్నామంటూ జిల్లా ప్రజాపరిషత్ సమావేశం వాయిదా**

**- జిల్లా ప్రజల సమస్యలు పట్టని పాలకులు**

*మహబూబాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

ప్రజలు మా సమస్యలను పరిష్కరిస్తారని ఎంతో నమ్మకంతో గత జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపిస్తే వారు అనుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రతి 3 నెలలకు ఒకసారి నిర్వహించే స్థాయి సంఘ సమావేశాలతో పాటు జిల్లా ప్రజాపరిషత్ సమీక్ష సమావేశాలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను చర్చించి పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు అందుకు భిన్నంగా మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంలో ఉన్నామనే వంకతో గురువారం జరిగే జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలను పాలకమండలి లేకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొంతమంది ప్రజాప్రతినిధులతో పాటు సామాన్య వ్యక్తులు మునుగోడు ఎన్నికలపై ఉన్న మమకారం మానుకోట జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వీటిపై చర్చించి పరిష్కారం చూపుతారనుకుంటే వారి రాజకీయ లబ్ధికోసం సమావేశాలను వాయిదా వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.




## కొనసాగుతున్న పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాలు

*మహబూబాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు రోజుకో విధంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగానే గురువారం జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధులలో పట్టణ సిఐ సతీష్ ఆధ్వర్యంలో ఎస్సైలు రవి, గోపి, పోలీస్ సిబ్బంది, పాఠశాలల విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ సతీష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు ప్రజల రక్షణలో భాగంగా ప్రాణత్యాగాలు చేశారని, వారిని స్మరించుకుంటూ కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు.



## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:*

ఆదర్శ నెక్స కార్ షోరూం ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో మహబూబాబాద్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పనిచేయుటకు మరియు వరంగల్ బ్రాంచ్ నందు డిజిల్ మెకానిక్‌గా పనిచేయుటకు అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి ఆర్.డి.ఎస్వీ రామకృష్ణ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మునుగోడులో బిజేపి గెలుపు ఖాయం

## సిఎం దిష్టిబొమ్మలు దగ్ధం

నెల్లికుదురు,అక్టోబర్ 27,ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుస్తారన్న భయంతో ఓటమిని తట్టుకోలేకపోతున్నారని బిజెవైఎం మండలాధ్యక్షులు తాళ్లపల్లి వాసు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద టీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఫాంహౌస్ అయిన మోయినాబాద్‌లో పథకం ప్రకారం కుటిల రాజకీయం నడిపించారని, ఎన్ని కుట్రలు చేసినా రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాగుల రాజేష్, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు మహ్మద్ ముస్తఫా, మండలాధ్యక్షులు ఆంగోతు యాకన్న, రాజు, పాల్గొన్నారు.

**తొర్రూరులో....**

మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా చివరికి బిజెపి పార్టీయే గెలుపొందుతుందని పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య

అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బిజెపి పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిపై ఎన్నో కుట్రలు చేస్తూ ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీలు అక్కడకు చేరి ఎన్ని బేరసారాలు చేసిన రాజగోపాల్ రెడ్డిదే విజయమన్నారు. కేసిఆర్, కేటిఆర్‌లు ఎన్ని డ్రామాలు ఆడినా మోడీ నాయకత్వాన్ని దెబ్బతీయలేరన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, జిల్లా నాయకులు రంగు రాములు, రామ్మోహన్ రెడ్డి, పూసల శ్రీనివాస్, వెంకన్న, సుధాకర్, శ్యామ్, సాయి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడూరులో....**

చిన్నగూడురు ః కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అహంకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే విధంగా కుట్రలు పన్నుతున్నదని టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని దాశరధి సెంటర్‌లో డోర ్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆదేశాల మేరకు బిజెపి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా రాష్ట్రంలో ఏర్పడిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి నీతిలేని రాజకీయాలకు తెరలేపిన బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని దుయ్యబట్టారు. నిప్పులాంటి టీఆర్ఎస్ పార్టీలో కొంతమంది ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి బేరసారాలు చేసి బిజెపిలోకి చేర్చుకోవడం కోసం కుట్రలు చేస్తుందని వీటిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ వల్లూరి వెంకట్ రెడ్డి, మూల మురళీధర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు చెన్నయ్య, వల్లూరు చెన్నారెడ్డి, గండి ఉప్పలయ్య, భూక్యా ప్రవీణ్, శ్రీరాములు, శ్రీను, పాల్గొన్నారు.







## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జయ్యారం గ్రామంలో ప్రాథమిక వైద్యారోగ్య ఉపకేంద్రంలో ఏఎన్ఎం శ్యామల అన్నారు. గురువారం మండలంలోని జయ్యారం గ్రామంలో ప్రాథమిక వైద్యారోగ్య ఉపకేంద్రంలో నాన్ కమ్యూనికబుల్ డిసీస్‌కి సంబంధించిన కిట్స్ మరియు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 సం॥లు పైబడినవారు బిపి, షుగర్ పరీక్షలు చేయించుకొని వ్యాధి మొదటి దశలోనే తగ్గించుకునే విధంగా చూసుకోవాలన్నారు. టిబి సోకినవారు తుమ్మినా, దగ్గినా ముఖానికి మాస్కు ధరించాలని, వారు ఉమ్మినప్పుడు ఒక డబ్బాలో గాని లేదంటే ఇసుక ఉంచిన డబ్బాలో గాని ఉమ్మివేయాలని ఆవిధంగా చేయడం వలన రోగం ఒకరి నుండి మరొకరికి సోకదని, కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ ఏఎన్ఎం శ్రీవాణి, ఆశావర్కర్లు సంధ్య, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## గీత కార్మికుడికి ఆర్థిక సహాయం

పెద్దవంగర,అక్టోబర్ 27,ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడిన కల్లు గీత కార్మికుడు గిరగాని అంజయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేల చెక్కును టాడి కార్పోరేషన్ అందజేసింది. మండలంలోని బోమ్మమల్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గిరగాని అంజయ్య తాటి చెట్టుపై నుంచి కిందపడ్డాడు. ఈ మేరకు రూ,15వేల చెక్కును కార్పోరేషన్ తరపును కల్లుగీత కార్మిక సంఘ మండల అధ్యక్షుడు అనపురం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, సోసైటి అధ్యక్షుడు రాచకోండ వెంకన్న, సభ్యులు పోడిశెట్టి సైదులు, రామచంద్రు , అంజయ్య , యాకయ్య, మల్లయ్య , శ్రీనివాస్ , ఐలయ్య, సమ్మయ్య, శ్యామ్ తదితరులు కలిసి అందజేశారు.



## కులం పేరుతో దూషించిన వ్యక్తిని అరెస్టు చేయాలి

నర్సింహులపేట,అక్టోబర్ 27,ప్రభాతవార్త

కులం పేరుతో గోల్‌బొడ్కా తండాకు చెందిన సర్పంచ్ భర్త కిషన్‌నాయక్‌ను దూషించిన వ్యక్తిని అరెస్టు చేయాలని ఎల్‌ఎచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరినాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ నెల 3న వంతడుపల గ్రామానికి చెందిన యాకయ్య మండల కేంద్రంలో చిన్న ఘర్షనకు దాడిచేయడంతో పాటు కులంపేరుతో దూషించడం జరిగిందన్నారు. దీనిపై పిర్యాదు చేసి, కులం పేరుతో దూషించాడని నిరూపించినప్పటికి అధికారులు ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. ఇప్పటికైన వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు ఉదయ్‌నాయకి, వైస్ చైర్మెన్ దేవేందర్‌నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు వంశీనాయక్, సర్పంచ్ హూలీనాయక్ , కిషన్‌నాయక్, రమేష్, లింగన్న, గోపా తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## వాహనాల రోడ్ సేఫ్టీ బిల్లును రద్దు చేయాలి

తొర్రూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో కీలక ప్రాముఖ్యత కలిగిన రవాణా సౌకర్యాల మేరకు వాహనాల రోడ్ సేఫ్టీ బిల్లును రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం ఏవోకు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు, ఓనర్లు దాదాపు రాష్ట్రంలో 10 లక్షల మంది పరోక్షంగా 50 లక్షల మంది ఉపాధికి ఇబ్బంది కలిగించే 2019 రోడ్ సేఫ్టీ బిల్లును రద్దు చేయాలన్నారు. ఆటో, మోటార్ల రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీసం సంక్షేమ బోర్డు లేక ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయన్నారు. ప్రతి కార్మికుడు ప్రైవేట్ ఫైనాన్స్‌ల ద్వారా వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు బల్లా దేవేందర్, భాస్కర్, మల్లేష్, సాంబయ్య, ప్రవీణ్, జైపాల్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## బిజేపి దిష్టిబొమ్మ దహనం

పెద్దవంగర,అక్టోబర్ 27,ప్రభాతవార్త

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ దిష్టిబొమ్మను మండల టీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేయాడానికి ప్రయత్నం చేసిందని ఆరోపిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గులాబీ నాయకులు గురువారం నిరసన తెలిపారు. బీజేపి దిష్టిబొమ్మను దహనం చేసి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు నే ్రహానాయక్, సోమ నర్సింహారెడ్డి, వెంకన్న, శ్రీరాం సంజయ్, చింతల భాస్కర్, పటేల్‌నాయక్, భీమానాయక్, ఎదునూరి శ్రీనివాస్, సమ్మయ్య, అనాపురం రవి, గంగాధర్, లింగమూర్తి, హరిష్, చిలుక భిక్షపతి, ఉపేందర్, ఎర్ర వెంకన్న, సాయిలు, నారయణ, మధు, సంతోష్ , బాలు నాయక్, హేమాని తదితరులు పాల్గోన్నారు.



## మునుగోడులో తెరాస గెలుపు ఖాయం

తొర్రూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తథ్యమని టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పసుమర్తి సీతారాములు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో బస్టాండ్ సమీపంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అహంకార పూరితంగా తెలంగాణ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తుందని, నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి బిజెపిలోకి రాబట్టుకోవాలనే ప్రయత్నం చేస్తుందని దీనిని ప్రజలందరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి అంజయ్య, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు శ్రీనివాస్, రావిశెట్టి ఉపేందర్, వెంకన్న, ఎండి మాలిక్, ముఖేష్, సురేష్, బస్వబోయిన మురళి, తూర్పాటి సాయి, నాగరాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

జఫర్‌గడ్,అక్టోబరు 27, ప్రభాతవార్త:

మండలంలోని తీగారం గ్రామానికిచెందిన కలకోట ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తీగారం గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి పరామర్శించారు. సాయంగా 50కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు జిట్టబోయిన గోపాల్, ఉపసర్పంచ్ కలకోట అనిల్‌కుమార్, గోరంతల కుమార్, కుస మల్లయ్య, యాదగిరి, సంపత్, కోటస్వామి, శ్రీనివాస్, మనోహర్, మల్లేశ్, గట్టుమల్లు, గట్టయ్య, అనిల్, పరుశరాములు, నగేష్, నవీన్, నరేష్, యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ వ్యవస్థ గురించి తెలిపేందుకే అవగాహన సదస్సులు

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మారుమూల ప్రాంతాలకు చెందిన రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కలిగించేందుకే గ్రామాలలో పర్యటిస్తూ తమ బ్యాంకు సేవల గురించి వివరిస్తున్నట్లు గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ తెలిపారు. బ్యాంక్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు తమ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవల గురించి తెలియజెప్పేందుకు కృషి పాఠశాల కార్యక్రమం ద్వారా కలిగిన ఒక అవకాశాన్ని తమ బ్రాంచి పరిధిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో గత కొన్ని రోజులుగా బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులను పురస్కరించుకొని దానికి సంబంధించిన మరికొన్ని వివరాలను విలేకరులకు తెలిపారు. చాలా మంది రైతులకు, ఇతర ఉపాధి మార్గాల ద్వారా జీవిస్తున్న వారికి బ్యాంకింగ్ వ్యవస్థ గురించి పూర్తిగా తెలియని పరిస్థితులు ఉన్నాయని, బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం నుండి బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం, ఇన్సూరెన్సు లాభాలు పొందడం వంటి విశయాలపై ఇంకా అవగాహన లేకుండా ఉన్నారని, అలాంటి వారికి తమ అవగాహన సదస్సుల ద్వారా ప్రయోజనం చేకురుతున్నదన్నారు. కనీస రోడ్డు సౌకర్యాలు కూడా లేని గ్రామాలకు వెళ్లి కూడా అవగాహన సమావేశాలు నిర్వహించడం, వారిని మోటివేట్ చేయడం జరుగుతున్నదన్నారు. గూడూరు యూనియన్ బ్యాంక్ ప్రస్తుతం రూ.140 కోట్ల టర్నోవర్‌తో కొనసాగుతున్నదన్నారు. ఖాతాదారుల నుండి డిపాజిట్ల రూపంలో రూ.43 కోట్లు ఉండగా రూ.95 కోట్లు బ్యాంకు ద్వారా వివిధ రూపాల్లో రుణాలు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.79 కోట్లు రైతులకు పంట రుణాల క్రింద, మహిళా పొదుపు సంఘాలకు లింకేజి రుణాల కింద ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా పొదుపు సంఘాల నుండి రికవరీ బాగా ఉంటున్నదని, కిస్తులను ప్రతి నెల సకాలంలో చెల్లిస్తూ బ్యాంకుకు సహకరిస్తున్నారని తెలిపారు. లింకేజి రుణాలు అందించడంలో తమ బ్యాంక్‌శాఖ జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో ఉందన్నారు. ఒక్కొక్క గ్రూపుకు రుణంగా అందించే మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచినట్లు ఆయన తెలిపారు. బ్యాంకు పరిధిలో 60 మంది చిరువ్యాపారులకు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. ముద్ర రుణాలు అందివ్వడంలో శిశు, తరుణ్, ఈశ్వర్ దశలను అమలు చేస్తూ రూ. 50 వేల నుండి రూ.5 లక్షల వరకు వారి వ్యాపార స్థాయిని బట్టి వ్యాపార నిర్వాహకులకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంక్ పరిధిలో ఐదు వేలకు పైబడి రైతులకు పంట రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా బ్యాంకు ఖాతాదారులకు కలిపిస్తున్న బీమా సౌకర్యాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రుణం పొందిన వారితో సహా ప్రతి ఖాతాదారుడికి రూ.5 లక్షల బీమా సౌకర్యం పొందే అవకాశం ఉందని తెలిపారు. నిర్ధేశిత ప్రీమియంల చెల్లింపు ద్వారా ఈ సౌకర్యం లభిస్తుందన్నారు. బ్యాంక్ సేవలపై గ్రామాలలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల ద్వారా తమకు మంచి స్పందన వస్తున్నదన్నారు. బ్యాంక్ స్కీముల గురించి తెలుసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. తమ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్యాంక్ అధికారులు మయూర్‌డాటే, మనోజ్ కుమార్, అసిస్టెంట్ గాదె సాగర్ పాల్గొన్నారు.



## క్రీడా సామాగ్రిని పంపిణి చేసిన పోలీసులు

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట గ్రామంలో గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణి చేసారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ సతీష్‌గౌడ్ మాట్లాడుతూ యువత ఒక మంచి లక్ష్యంతో ముందుకు సాగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక, మానసిక ధృఢత్వాన్ని ఇచ్చే క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. పట్టుదలతో కృషి చేస్తే క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయన్నారు. తమ లక్ష్యసాధనలో నిరంతరం శ్రమిస్తూ సత్ఫలితాలను సాధించాలని, కన్నవారికి, ఉన్న ఊరుకు మంచి పేరును తెచ్చి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా వాలీబాల్, ఫుట్‌బాల్, బాల్ బ్యాండ్మింటన్, క్యారం బోర్డు, రింగ్స్, స్కిప్పింగ్ రోప్స్, డంబెల్స్ వంటి క్రీడా సామాగ్రిని యువకులకు అందజేసారు. కార్యక్రమంలో మరో ఎస్ఐ దిలీప్, సర్పంచ్ కట్ల భవానివిష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, వార్డు మెంబర్ సాయిలు, గ్రామపెద్దలు శోభన్‌రెడ్డి, సూర్యనారాయణ, వెంకట్‌రెడ్డి, లింగయ్య, వెంకన్న, యాదగిరి, రాజాలు, యాకస్వామి, పాల్గొన్నారు.



## భారత్‌జోడో యాత్రకు తరలివెళ్లాలి

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర తెలంగాణాలోకి ప్రవేశించిన క్రమంలో ఈ యాత్రను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త తరలి వెళ్లాలని కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ కోరారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న ప్రజావ్యతిరేక పాలనపై ప్రజలకు వివరించేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న భారత్‌జోడో యాత్రను మన ప్రాంతంలో కూడా విజయవంతం చేయాల్సిన భాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని అన్నారు. తెలంగాణాలోని మక్తల్ నియోజకవర్గం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో పాల్గొనేందుకు గూడూరు, కేసముద్రం మండలాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, శివరాత్రి సంపత్ పాల్గొన్నారు.



## పేద ప్రజల కోసమే జోడో యాత్ర

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనం కొరకు రాహుల్‌గాంధీ దేశంలో భారత్‌జోడో యాత్రను చేపట్టి విజయవంతంగా కొనసాగిస్తున్నారని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న అన్నారు. గూడూరులో గురువారం తమ వర్గీయులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహులగాంధీ పాదయాత్రకు మద్దతుగా ప్రతి ఒక్కరు కలిసి నడవాలన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా తమ పాలనను కొనసాగిస్తున్నాయన్నారు. పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై దేశ ప్రజలందరిని ఏకం చేసేందుకు నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర తెలంగాణా రాష్ట్రంలో కూడా కొనసాగుతున్నందున ఈ ప్రాంతం నుండి పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని కోరారు. సమావేశంలో అర్రెం వీరస్వామి, బొల్లికొండ మధు, పూజరి శంకర్, చీకటి శ్రీనివాస్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## భవన నిర్మాణ కార్మిక మహాసభను విజయవంతం చేయాలి

*కొత్తగూడ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దోర్నకల్ మండల కేంద్రంలో జై బాన్ హాల్‌లో ఈ నెల 29న జరిగే మహాసభను విజయవంతం చేయాలని కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు తాడబోయిన శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బత్తుల గణేష్ ఆద్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా శీశైలం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక చట్టాలు అమలుకై ప్రతి కార్మికులు కదలి రావాలని అన్నారు. ఈ సభకురాష్ట్రప్రధానకార్యదర్శి ఆర్ కోటం రాజు, బి మధు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆకుల రాజు, సీఐటీ జిల్లా కార్యదర్శి ఉపేందర్, శంకర్, జిల్లా నాయకులు పాల్గొంటారని అన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో సంఘం బలోపేతం చేసుకోవడం కార్మిక సంఘాలు చర్చించుకోవడం ఈ మహాసభ దోహద పడతాయని అన్నారు. కావున జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. నవంబర్ 8, 9 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిరిపురం శీశైలం, పెద్దగూడూరు మండల అధ్యక్షులు రమేష్, మండల నాయకులు ఎస్ మల్లేషం, రాములు, వెంకన్న, దేవండ్ల నరేందర్, తమ్మిశెట్టి శ్రీను, దేంవండ్ల మస్తాన్, తిర్మల్‌రావు, బత్తుల ఇప్పలనారాయణ, వేముల అజయ్, బత్తుల భద్రయ్య, తమ్మిశెట్టి ప్రసాద్, యాకయ్య, రామటెంకి ప్రభాకర్, దేవండ్ల చిన్నకొండయ్య, బాల్య రాజు, తుర్స భద్రయ్య, తోలెం అశోక్, దారావత్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## గర్భణీ స్త్రీలకు జన్యు వ్యాదులు సోకకుండా రక్తపరీక్షలు

*కొత్తగూడ అక్టోబర్ 27 ప్రభాతవార్త*

మండం కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో తలాస్మీయా మరియు సికెల్‌సెల్ ఎనీమియా, ప్రాణాంతక జన్యువ్యాదులకు సంబందించిన రక్త పరీక్షలను ఆరోగ్య మరియు కుటుంబం సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ ఆదేశానుసారం మొదటి కాన్పు గర్భిణీ స్త్రీలకు 16, 20 వారాలలోపు రక్త పరీక్షలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎలాంటి పరిస్థితులలో వస్తాయి వాటి లక్షణాలు, గుర్తింపు పరీక్షలను గురించి జిల్లా వైద్యాధికారి కార్యాలయం వారు ఇచ్చిన జాబితాల్లోని 11 మంది గర్భిణీలకు ఈ జన్యు సంబందిత వ్యాదులను గుర్తింపు రక్త పరీక్షలు చేశామన్నారు. ఈ ప్రాజెక్టువల్ల ఆరోగ్యవంతమైన జన్యులోపాలు లేని శిశువుల జననం గురించి 16, 20 వారాల గర్భిణీ స్త్రీలకు రక్తపరీక్షలు చేసి గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజ, హెల్త్‌సూపర్‌వైజర్ ఆంజనేయులు, ల్యాబ్‌టెక్నీషియన్ రజాక్, స్టాప్‌నర్స్ ప్రీతి, ఏఎన్ఎంఎస్, ఆశాలు తదితరులు ఉన్నారు.



# సమిష్టి కృషితో పిల్లలలో లోప పోషణను నివారించాలి

## జిల్లా స్థాయి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్,ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టి కృషితో జిల్లాలోని పిల్లలలో లోప పోషణను పూర్తిగా నివారించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో అంగన్వాడీ టీచర్లు, సర్పంచులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు జిల్లా స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులలో మొదటి మూడేళ్ల దశలోపే ఆరోగ్యపరంగా మార్పులు తేవాలని బరువు, ఎదుగుదల, ఎత్తు తక్కువ గల చిన్నారులలో సమస్య తీవ్రతను గుర్తించి పోషణ లోప నివారణ చర్యలను చేపట్టాలన్నారు. సర్పంచులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు ప్రతి వారం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలలో ఎదుగుదలను, ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్‌రాజ్, జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా, నర్సింహారావు, రాహుల్, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర సిరోంచలో మేడిగడ్డ ముంపు రైతుల ఆందోళన

## తెలంగాణ సిఎంకు లేఖ రాసిన మహారాష్ట్ర రైతులు

**మహదేవపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

గత కొన్నేండ్లుగా మేడిగడ్డ ప్రాజెక్టుతో మహారాష్ట్ర సిరోంచకు చెందిన రైతులు ముంపు పేరిట అనేకమంది ఇబ్బందులకు గురవుతూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలపుతూ గురువారం తలపెట్టిన ఆందోళన ఉద్రుక్తంగా చోటుచేసుకొంది. సుమారు 12గ్రామాల రైతులు సిరొంచ, అరుడ, జానంపల్లి, మద్దికుంట తదితర గ్రామాల రైతులుతెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, మహరాష్ట్ర ప్రభుత్వానికి లేఖలను రాశారు. ఈమేరకు ముంపు రైతులు సమస్య పరిష్కారం కోరుతూ మహరాష్ట్ర సిరోంచ నాయబ్ తాసీల్దార్ సయ్యద్ హమీద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మేడిగడ్డ బ్యాక్‌వాటర్ వల్ల గత మూడు సంవత్సరాల నుండి పంటలు తీవ్రతరంగా నష్టపోతున్నామని తెలిపారు. దీంతో ముంపు ప్రాంతాల రైతులు ఆందోళనలు, ధర్నాలు చేయడంతో ల్యాండ్ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టినట్లు తెలిపారు. 2013 ఆక్ట్ ప్రకారం సర్వే నిర్వహిస్తుండడంతో అనేకమంది రైతులు భూములను కోల్పోయి తీవ్రంగా నష్టపోయే పరిస్థితిని ఎదురైతందని అన్నారు. గత మూడు సంవత్సరాల కంటే భూసర్వే పేరిట నేరుగా రూ.10లక్షల పైచికులుతో కొనుగోలు చేసుకున్నారని, ప్రస్తుతం కూడా అదే మాదిరాగా చెల్లించి న్యాయం చేయాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి పంటలు బీడు భూములుగా మారిపోయాయని కావున అదనంగా రూ.20లోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రధాని మోడీకి ఎలాగు తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ లెటర్ రాశారో అదేవిధంగా మహారాష్ట్ర రైతులకు కూడా కేసిఆర్ న్యాయం చేకూర్చి ఆదుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కోసం వచ్చే నెల 7వరకు గడువు విధిస్తున్నామని,లేని పక్షంలో తీవ్రస్థాయిలో ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈఆందోళన నిరసన కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన సుమారు 12గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈనిరసన, ఆందోళన కార్యాక్రమాల్లో మహారాష్ట్రకు సంబంధించిన సుమారు 12గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై ఐకేపీ సిబ్బందికి శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రణాళికబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు విద్యుత్‌సరఫరా షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ కేంద్రంలో ఐదుగురు సభ్యులు ఉండాలని ఎవరు ఏ విధులు నిర్వహించాలో అవగాహన పరచడం జరిగిందన్నారు. సభ్యులందరికి గుర్తింపుకార్డులు ఇవ్వడంజరుగుతుందన్నారు. ఈసందర్భంగా సభ్యులు చేసే కార్యకలాపాలను వివరించారు. పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇతరులను కేంద్రాలలోని రానివ్వరాదని సూచించారు. గన్నిబ్యాగ్స్ కొరకు సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ధాన్యం రవాణా కొరకు పౌరసరఫరాల అధికారిని రోజారాణి, మాయిచ్చర్ మీటర్లు వేయింగ్ మిషన్స్ వంటి సామాగ్రి కొరకు మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ అధికారుల ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. ఉన్నతాధికారులు ప్రతీరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ కేంద్ర నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతీ కేంద్రంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని వాటిపై మద్దతు ధరలు ఇన్‌చార్జి అధికారుల సెల్‌ఫోన్ నంబర్లు ప్రదర్శింప చేయాలన్నారు. ప్రతీ కేంద్రంకు 20వరకు టార్ఫాలిన్‌లను సరఫరా చేయడం జరుగుతుందని, రైతువద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన దగ్గరి నుంచి గోదాంలకు చేరేవరకు భద్రత ప్రభుత్వానిదేనని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని టార్ఫాలిన్‌లతో వర్షాలకు తడవకుండా కప్పి ఉంచాలన్నారు. అదేవిధంగా గన్ని బ్యాగ్స్ వివరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. బ్యాగ్స్ కొరత రాకుండా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ఎటువంటి సమస్యలు ఎదురైనాసంబంధిత అధికారికే ఫోన్‌చేయాలని ఇతరులకు చేయరాదన్నారు. ఈసందర్భంగా ధాన్యం ఏ గ్రేడ్ మద్దతు ధర 2060, సాధారణ రకం 2040రూపాయలుగా ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఓ రాంరెడ్డి, పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, సివిల్‌సప్లయ్ డీఎం సంధ్యారాణి, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్దె వెంకన్న, ఏపీఎంలు సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# భాషా పండితులకు ప్రతి నెల ప్రత్యేక అలవెన్స్

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండితులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్‌వరంగల్ జిల్లా భాషా పండితులకు ప్రతి నెల ప్రత్యేక అలవెన్స్ ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నత పాఠశాలలో అదనంగా 8వ, 9వ, 10వ తరగతులకు తెలుగు, హిందీ, ఉర్దూ బాషలు బోధిస్తున్నారు. భాషా పండితులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే నిబంధన ప్రకారం సుప్రీం కోర్టు 2005లోనే బాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని తీర్పు ఇచ్చినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చట్టవిరుద్ధమైన 2005 చట్టం చేసి పండితులకు మొండి చేయి చూపించారని ఇప్పటికి తెలంగాణ ప్రభుత్వం ఎన్నో జీఓలు సవరణలు చేస్తున్నప్పటికీ ఉద్యోగాల పదోన్నతులు జరగడం లేదని సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ప్రపంచ తెలుగు మహాసభల సాక్షిగా తెలిపిన విధంగా భాషా పండితులకు పదోన్నతి కల్పించాలి లేదా 2,3 జీవోల ప్రకారం పండితులకు మాత్రమే పదోన్నతి కల్పించాలని, కోర్టులతో సంబంధం లేకుండా వెంటనేపదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అలాగే జీవో 56 ప్రకారం అదనపు తరగతులకు 8,9,10వ తరగతులకు బోధించినందుకు ఇచ్చే ప్రత్యేక అలవెన్స్ రూ. 150/- ప్రతినెలా జీతంతో పాటు ఇచ్చే విధంగా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని డీఈఓ వరంగల్ జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కక్కెర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి పోతుల మురళీధర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ యాదగిరి శంకర్, పాల్గొన్నారు.



# పొంచి ఉన్న పెను ప్రమాదం

## ఆదమరిస్తే జీవితాలే బలి



**మహాముత్తారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం కొత్త ముత్తారం జోడే వారి ఇండ్ల వద్ద గ్రామానికి సరఫరా అయ్యే విద్యుత్ వైర్‌కు తీగపారడంతో విద్యుత్ తీ కిందకు వచ్చి రోడ్డుకు అందుబాటులో ఉందని దీంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని గ్రామస్తులు 'ప్రభాతవార్త'కు తెలిపారు. విద్యుత్ అధికారులు ఎద్దైనా ప్రమాదం సంభవించినప్పుడే స్పందించకుండా ముందస్తుగా తొలగించి పనురుద్ధరించాలని విద్యుత్ అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సమిష్టి సమన్వయంతో పనులు పూర్తి చేయాలి

## ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

## జాతర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర




**రేగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ఇంకా వారం రోజుల్లో బుగులోని జాతర పనులను పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ 7నుండి 12వరకు జరిగే శ్రీబుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రేగొండ మండలకేంద్రంలోని రైతు వేదికలో జాతర ఛైర్మన్ కడారి జార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ 7నుండి 12వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రేగొండ మండలకేంద్రంలోని రైతువేదికలో జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని మాట్లాడారు. జాతర ఏర్పాట్లపై 10శాఖల సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో కంటే ఈఏడాది బుగులోని వెంకటేశ్వర జాతర బ్రహ్మాండంగా ఎలాంటి అసౌకర్యాలు కల్గించకుండా సమీక్షించే విధంగా ఆయా శాఖల అధికారులు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈవిషయంపై ఏశాఖ అధికారులైన నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఆదేశించారు. అదేవిధంగా బుగులోని వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల ప్రతులను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి, ఎంపిటీసీ గంట గోపాల్, బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర పాలకవర్గ ఎంపిపి పున్నం లక్ష్మీ, సభ్యులు, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ షర్ఫుద్దీన్, ఎంపిడిఓ సురేందర్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్టీసీ, అటవీ, వైద్యా, పోలీస్, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.